



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 330 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శుక్రవారం 19 జూలై 2024 పేజీలు : 12 వెల : 2/-


## తాతకు తగ్గ మనమరాలు

**'క్రై".. 17 ఏళ్ల ట్రంప్.. గట్టి పిండమే**



**వాషింగ్టన్ :** ప్రపంచం చూపంతా ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. బైడెన్ వైదొలగుతారా? లేదా? అని ఓవైపు.. ట్రంప్ గెలుపు ఖాయమనే అంచనాలు మరోవైపు.. వీటి **మిగతా 2లో..**

## యూపీలో పట్టాలు తప్పిన దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్



**గోండా :** ఉత్తర్‌ప్రదేశ్‌లో చండీఘడ్-దిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇవాళ పట్టాలు తప్పింది. మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో గోండా-ఝిలాహీ స్టేషన్ల మధ్య రైలు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో రైలులో ప్రయాణిస్తున్న పలువురు మృత్యువాత పడ్డారు. మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన రైల్వే అధికారులు క్షతగాత్రుల్ని కాపాడే పనిలో నిమగ్నమయ్యారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ అధికారుల్ని ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో మధ్యాహ్నం 2:37 గంటలకు చండీగఢ్-దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఐదు నుంచి ఆరు **మిగతా 2లో..**

## నీట్ ఫలితాల విడుదలకు లైన్ క్లియర్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష నీట్ ఫలితాల విడుదలపై సస్పెన్స్ తొలగిపోయింది. పలు చోట్ల పేపర్ **మిగతా 2లో..**

## బాబుకు భారం తగ్గిస్తున్న నారా లోకేష్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడిగా ఉన్న మంత్రి జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన నారా లోకేష్ అధినేత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు బరువు బాధ్యతలను పూర్తిగా పంచుకుంటున్నారు. చంద్రబాబు ఏపీకి సీఎం గా ఉన్నారు. ఖజానా ఖాళీగా ఉండి వెక్కిరిస్తోంది. అదే టైం లో కేంద్రంలో కీలకంగా టీడీపీ ఉంది. జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు బాబు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంది. అలాగే పార్టీ ఇచ్చిన **మిగతా 2లో..**

## పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు



*ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతకాలం పెత్తనం చాలాయించిన వైసీపీ నాయకులకు సైలెంట్ అయిపోతున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోని పెద్దలు, టీడీపీ, జనసేన నాయకులు వరుసగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తాడిపత్రిలో జేసీ బ్రదర్స్ ముందు తోక తిప్పితే ఇలాగే ఉంటుంది, పాపం లాయర్ పరిస్థితి ?తాడిపత్రిలో జేసీ బ్రదర్స్ ముందు తోక తిప్పితే **మిగతా 2లో..**

## జనసేన సభ్యత్వ నమోదు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఎపిలో గత సార్వత్రిక ఎన్నికల్లో వందశాతం స్ట్రయిక్ రేట్ గెలిచిన పార్టీ జనసేన. పోటీ చేసిన అన్ని అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో జనసేన గెలిచింది. జనసేన గెలుపు దేశ **మిగతా 2లో..**

## అందరూ సంయమనం పాటించండి

- జగన్‌ది సైకో పాలన : హెూం మంత్రి అనిత
- అరాచక శక్తులను రెచ్చగొడుతున్నారన్నారు
- జగన్ ఆ హత్యలను ప్రస్తావించు
- ఆయా శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుంచి రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న సంఘటనలు ముఖ్యంగా హెూం మంత్రి వంగలపూడి అనితకు తలనొప్పిగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా బాలికలపై జరిగిన అత్యాచారాలు, హత్యలతోనే ఉక్కిరి బిక్కిరి అవుతున్న హెూంమంత్రికి, తాజాగా వినుకొండలో వైసీపీ కార్యకర్త హత్య ఘటన, పుంగనూరులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై రాళ్ల దాడి ఘటన తలనొప్పి తెచ్చిపెట్టాయి. ఈ క్రమంలో ఏపీలో శాంతిభద్రతల పరిరక్షణ గురించి, గత **మిగతా 2లో..**

## గోల్‌గప్పా అమ్ముకోవాలా?

**స్వామి అవిముక్తేశ్వరానందపై కంగనా రనౌత్ ఫైర్**



**ముంబై :** జ్యోతిర్ మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానందపై బీజేపీ ఎంపీ, ప్రముఖ బాలీవుడ్ నటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్రోహి అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఉద్దేశించి అవిముక్తేశ్వ **మిగతా 2లో..**

## తడిసి ముద్దయిన రాజమహేంద్రవరం 4

**హెల్మెట్ ధరించండి.. రక్షణ పొందండి**

## రెబెల్ ట్యాగ్‌తో మళ్లీ రఘురామ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తనకు కూటమి ప్రభుత్వంలో ఎలాంటి పదవులు దక్కలేదని తీవ్ర అసంతృప్తితో రఘురామ క్రిష్ణం రాజు ఉన్నారా అన్న చర్చ సాగుతోంది. ఆయన ఉన్నది ఉన్నట్లుగా కుండ బద్దలు కొట్టే రకం. ఆయన తాజాగా మీడియాతో మాట్లాడుతూ అంటున్న మాటలు వేస్తున్న సెటైర్లు మరోసారి రెబెల్ అవతారం ఎత్తబోతున్నారా అన్న సందేహాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. ఇక **మిగతా 2లో..**

## నల్లపూసగా మారిన నల్లారి కిరణ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఉమ్మడి ఏపీ చివరి సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరిన తరువాత కొన్నాళ్ళ సైలెంట్ అయ్యారు. అయినా సరే మాజీ సీఎం హెూదాలో ఆయనను గుర్తించి రాజంపేట లోక్ సభ నుంచి టికెట్ ఇచ్చి పోటీ చేయించారు. టీడీపీ కూటమి ప్రభంజనం ఏపీలో బలంగా వీచినా నల్లారి కిరణం మాత్రం మెరవలేదు. ఆయన ఓటమి పాలు అయ్యారు. నిజంగా కనుక ఆయన గెలిచి ఉంటే కేంద్ర మంత్రిగా కేబినెట్ ర్యాంక్ హెూదాలో ఉండేవారు. బ్యాడ్ లక్ అంటే అదే అని అంటున్నారు. 2014 తరువాత పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కిరణ్ జాతకం 2024లో అయినా మారుతుందని అనుకుంటే ఈసారి అలాగే జరిగింది. ఇక ఓటమి తరువాత కిరణ్ కుమార్ రెడ్డి సైతం డీలా పడినట్లుగా ఉన్నారు. అందరూ గెలిచి తాను ఓటమి పాలు కావడం ఆయన బహుశా జీర్ణించుకోలేకపోయి ఉండాలి. అందుకే ఆయన చాలా **మిగతా 2లో..**

## కొడాలి నాని అరెస్టు ?



**గుడివాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారా? ఆయనను రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారా? అంటే రాజకీయవర్గాల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, దారుణాలతో ఇష్టారీతిగా చెలరేగిన నాని.. ఇప్పుడు వాటన్నిటికీ సంబంధించి పలు కేసులు ఎదుర్కొంటున్నారు. తాజాగా గుడివాడలోని **మిగతా 2లో..**

## రాక్షస పాలన సాగుతోంది

**వినుకొండ ఘటనపై స్పందించిన జగన్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

పల్నాడు జిల్లా వినుకొండలో బుధవారం రాత్రి అత్యంత పాశవికమైన ఘటన జరిగిన సంగతి తెలిసిందే. ఆ ఘోరానికి పాల్పడిన వ్యక్తి ఏ పార్టీకి చెందినవారు అనే సంగతి కాసేపు పక్కనపెడితే... జరిగిన ఘోరం మాత్రం అత్యంత భయానకంగా ఉందనే చెప్పాలి! ప్రస్తుతం ఏపీ వ్యాప్తంగా ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది. ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఈ సమయంలో నిందితుడు టీడీపీ కార్యకర్త, బాధితుడు వైసీపీ కార్యకర్త అంటూ వైసీపీ ఆన్ లైన్ వేదికగా స్పందించగా... కాదు ఇద్దరూ **మిగతా 2లో..**

## ఇప్పుడున్నది ప్రజా ప్రభుత్వం

**అయ్యన్న సంచలన నిర్ణయం!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

విపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర ద్వారా నిత్యం ప్రజల్లో ఉన్న వైఎస్ జగన్... అధికారంలోకి వచ్చిన తర్వాత పరదాలకూ, ప్యాలెస్ లకూ పరిమితమైపోయాడనే కామెంట్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం అయిన సంగతి **మిగతా 2లో..**

## షర్మిలపై నేతల విమర్శలు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యవహార శైలిపై సీనియర్ నేతలు అసంతృప్తి ఉన్నారా అంటే అవుననే అంటున్నారు. ఆమె పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఎన్నికలు పూర్తయ్యాక ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు సుంకర పద్మశ్రీ, రాకేశ్ రెడ్డి.. షర్మిల, ఏపీ పీసీసీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం ఠాగూర్ లపై తీవ్ర అవినీతి **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## మనమరాలు

మధ్యలో ట్రంప్ పై దుండగుడి కాల్పులు.. ఇంకోవైపు బెడెన్ కు కొవిడ్ పాజిటివ్.. ఇలా రోజుకో వార్త మీడియాలో వస్తూనే ఉంది. ఇందులో 17 ఏళ్ల అమ్మాయి తన ప్రసంగంతో కట్టిపడేసింది. “ నా పేరు కై. అమ్మానాన్నలు పట్టించుకోకుంటే (నవ్వుతూ) ఆయన మాకు చాక్లెట్లు (క్యాండీ), సోడా (కూల్ డ్రింక్స్) తెచ్చేవారు. మీ అందరికీ తెలియని వ్యక్తి గురించి చెబుతా” అంటూ మొదలుపెట్టి.. తాతయ్యతో తన అనుంబంధాన్ని చెప్పుకొంటూ పోయింది. అసలే తాతకు ముద్దుల మనమరాలు ఏమో..? ఆయన గురించి ప్రపంచానికి తెలియని విషయాలు పంచుకుంది.

## దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్

కోచ్‌లు పట్టాలు తప్పాయి. గోండా, జిలాహి మధ్య ఉన్న పికౌరాలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు నంబర్ 15904 చండీగఢ్ నుండి అస్సాంలోని దిబ్రూగఢ్‌కు వెళుతోంది. మొత్తం 12 కోచ్‌లలో ఏసీ కంపార్ట్‌మెంట్‌లోని నాలుగు కోచ్‌లు జులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల ముందు పట్టాలు తప్పాయి. గోండా జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు సరైన చికిత్స అందించడానికి సూచనలు ఇస్తున్నట్లు సిఎంఓ ఒక ప్రకటనలో తెలిపింది. అటు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా కూడా రైలు ప్రమాద పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది.

## లైన్ క్లియర్

లీక్ ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో రీటెస్ట్, ఫలితాల విడుదల డైలమాలో పడింది. ఈ నేపథ్యంలో దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. రీటెస్ట్ డిమాండ్లను తోసిపుచ్చుతూ ఫలితాల విడుదలపై జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)కు కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్ పరీక్షపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు సీజే డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య బెంచ్ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది. ఈ ఏడాది నీట్ పరీక్ష ఫలితాలను ఈ నెల 20న శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశాలు ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పటికే నీట్ ఫలితాల ప్రకటన కాగా.. అందులో అభ్యంతరాలతో తిరిగి వీటిని విడుదల చేస్తున్నారు. జాగ్రత్త!. ఏపీకి హెచ్చరిక పంపించిన బంగాళాఖాతం ఇవాళ సుప్రీంకోర్టులో నీట్ పిటిషన్ల విచారణ సందర్భంగా, పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది నరేంద్ర హుడా పారదర్శకతను తీసుకురావడానికి నీట్ పరీక్ష రాసిన విద్యార్థులందరి ఫలితాలను ప్రకటించాలని కోరారు. గతంలో మొత్తం విద్యార్థుల ఫలితాలను వెల్లడించలేదని, అది విద్యార్థుల ఆస్తిని సొలిసిటర్ జనరల్ వాదించారు.

## నారా లోకేష్

హామీలు ఉన్నాయి. పోలవరం అమరావతి వంటి బిగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడం బిగ్ టాస్క్ గా ఉంది. కూటమిలో పెద్దన్నగా అందరినీ కో ఆర్డినేట్ చేసుకోవడం మరో బాధ్యత. ఇలా బాబుకు అనేక రకాలుగా ఒత్తిళ్ళు ఉన్నాయి. దాంతో ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూనే పార్టీ వ్యవహారాలలో సైతం నారా లోకేష్ చురుకుగా మారారు. ఒక విధంగా చెప్పాలీ అంటే పార్టీ బాధ్యతలను ఆయనే చూస్తున్నారు అని అంటున్నారు. పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలకు లోకేష్ టచ్ లో ఉంటున్నారు. చినబాబు అందుబాటులోకి రావడంతో వారు కూడా ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారుట. చంద్రబాబు వద్దకు వెళ్ళకుండానే వారి సమస్యలు ఇబ్బందులు అన్నీ తెలుసుకుని వారికి తగిన పరిష్కారాలు చూపుతున్నారు అని అంటున్నారు. అలా ప్రతీ రోజూ ఎమ్మెల్యేలను కలుసుకోవడం కోసం లోకేష్ కొంత సమయం కేటాయించారు అని అంటున్నారు. వారి విన్నపాలు వినతులు వింటూ లోకేష్ పార్టీ పరంగా అండగా ఉంటున్నారు అని అంటున్నారు. తమ నియోజకవర్గంలోని ఇబ్బందులను ఎమ్మెల్యేలు లోకేష్ కి తెలియచేస్తున్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిధులను విడుదల చేయాలని కోరుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మంత్రులకు చెప్పాలని వారు అంటున్నారు. వీటి మీద లోకేష్ పూర్తి బాధ్యత తీసుకుని పరిష్కరిస్తూండడంతో ఎమ్మెల్యేలు కూడా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు అని అంటున్నారు. అంతే కాదు ఆయా నియోజకవర్గంలో పార్టీలో ఉన్న సమస్యలు వర్గ పోరు వంటివి కూడా లోకేష్ దృష్టి వస్తే వెంటనే ఆలస్యం చేయకుండా నాయకులతో మాట్లాడి అంతా ఒక్కటిగా ఉండేలా చూస్తున్నారు అని అంటున్నారు.

## పోలవరం ప్రాజెక్టును నాశనం

ఇలాగే ఉంటుంది, పాపం లాయర్ పరిస్థితి ? ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఓ వెలుగు వెలిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు చెక్ పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు టీడీపీ నాయకులు చకచకా రంగం సిద్ధం చేస్తున్నారని తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు సర్వనాశనం చేశారని సీఎం చంద్రబాబుతో సహ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పుడు అదే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఆ పోలవరం నీళ్లు రాయలసీమకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖా మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లెలో మీడియాతో మాట్లాడిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వం మీద ఆరోపణలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని, వైసీపీ ప్రభుత్వం నిర్లక్షం కారణంగా పోలవరం ప్రాజెక్టు పనుల్లో నాణత్య తగ్గిపోయిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి అయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, పోలవరంతో పాటు పెండింగ్ ప్రాజెక్టు పనులు అన్ని పూర్తి చెయ్యాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు, ఎన్ని ప్రాజెక్టులు ప్రారంభించారు అనే విషయంపై బహిరంగ చర్చకు వైసీపీ నాయకులు సిద్ధం కావాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వైసీపీ నాయకులకు సవాలు విసిరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి భూ అక్రమణలకు, ఇసుక అక్రమ రావాణా దందాలకు పాల్పడ్డారని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన అక్రమాలు మరెక్కడా జరగలేదని, వారి పాపాలు వారినే నీడలా వెంటాడుతున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజక వర్గం టీడీపీ ఇన్ చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి ఆరోపించారు.

## జనసేన సభ్యత్వ నమోదు

వ్యాప్తంగా చర్చనీయాంశ మైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి ప్రస్తుతం 6.47 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారు. తాజాగా, 9 లక్షల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యంగా రేపటి నుంచి కొత్త సభ్యత్వాల నమోదు చేపట్టనున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ ప్రమాద, జీవిత బీమా కూడా అందించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో... కొత్త సభ్యులను చేర్చుకోవడంతో పాటు, పాత సభ్యత్వాల రెన్యువల్ కూడా చేపట్టనున్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట




రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని సోమేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్స్ కిడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం దయామణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, స్కూల్ బ్యాగ్ ,బుక్స్ ,బెల్టు, టై తదితర వస్తువులతో కూడిన స్టూడెంట్ కి ఎట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి నల్లమిల్లి మంగతాయారు వెంకట రెడ్డి, డివైఇవో ఎస్ఎల్ నరసింహ ఫణి, ఎంఈఓ లు బి రామలక్ష్మణమూర్తి, వై సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ వై ఆర్ కే పరమహంస తదితరులు పాల్గొన్నారు.

## పాటించండి

వైసీపీ హయాంలో హత్యల గురించి మాట్లాడిన వంగలపూడి అనిత ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించకుండా సంయమనం పాటించాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్న వంగలపూడి అనిత అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదన్నారు. క్రిమినల్స్ ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణన లోకి తీసుకునే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు.

**జగన్ సైకో పాలన :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని మంత్రి అనిత పేర్కొన్నారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వ పాలన పైన మండిపడిన అనిత సైకో జగన్ పాలనలో శాంతిభద్రతలను ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసని పేర్కొన్నారు.

**అరాచక శక్తులను రెచ్చగొడుతున్నారన్నారు :** గత ఐదేళ్లలో టిడిపి, జనసేన, బిజెపితో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని అనిత గుర్తు చేశారు. చంద్రబాబు పవన్ వంటి నాయకులకే ఇబ్బందులు ఎదురయ్యాయి అని గుర్తు చేసిన అనిత టిడిపి కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేకనే అరాచక శక్తులను రెచ్చగొడుతున్నారన్నారు. టిడిపి వైసిపి రెండు పార్టీలకు అప్పీల్ చేస్తున్నానని పేర్కొన్న మంత్రి అనిత చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోకూడదని సూచించారు.

**జగన్ ఆ హత్యలను ప్రస్తావించు :** జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, సుధాకర్ హత్య కేసు, డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన కేసుతో సహా నాటి వివిధ ఘటనలను ప్రస్తావించారని పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో జరుగుతున్న మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

**ఆయా శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ :** మహిళా, శిశు సంక్షేమ, విద్యా, పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ కు కమిటీని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారాలకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

## గోల్‌గప్పా అమ్ముకోవాలా?

రానంద వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. రాజకీయ నాయకులు రాజకీయాలు చేయకుండా పానీపూరీ అమ్ముకోవాలా? అని ఘాటుగా స్పందించారు. ఇటీవల ముంబైలో మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రేతో స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి సమావేశమయ్యారు. ఆ తర్వాత మీడియాతో అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ.. ఉద్ధవ్ థాక్రేకు కొందరు ద్రోహం చేశారని చాలా మంది ప్రజలు వేదనకు గురవుతున్నారని అన్నారు. థాక్రేను మోసం చేసిన వారిపై ప్రజల వ్యతిరేకత ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిబింబించిందని వ్యాఖ్యానించారు. ఉద్ధవ్ మళ్లీ సీఎం అయ్యేవరకు ప్రజల బాధ తీరని అన్నారు అవిముక్తేశ్వరానంద. సీఎం ఏక్‌నాథ్ షిండేను ఉద్దేశించి చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

## రెబెల్ ట్యాగ్‌తో మళ్లీ రఘురామ?

పోతే ఉండి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామ క్రిష్ణం రాజు టీటీడీ చైర్మన్ పోస్ట్ మీద కన్నేశారా అంటే ఆయన మాటలు వింటే అవును అనే జవాబు వస్తుంది. తనకు ఈ కీలకమైన పోస్ట్ దక్కాలని ప్రజలు అనుకుంటున్నారు అని రఘురామ చెబుతున్నారు. అంతే కాదు ఉండి నియోజకవర్గం నుంచి ఇప్పటికే నలుగురు టీటీడీపీ చైర్మన్లుగా పనిచేశారు అని గుర్తు చేశారు. వారంతా క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన వారే అని అన్నారు. తన సొంత చిన్నాన్న మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు కూడా టీటీడీ చైర్మన్ అయ్యారని చెప్పారు. అయితే ఇవన్నీ క్రెడిటేరియా అని తాను అనని అధినాయకత్వం మనసులో ఏముంటే అదే జరుగుతుందని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. తనకు టీటీడీ చైర్మన్ పదవి ఇస్తే అంతకంటే భాగ్యమా అని ఒక యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలే చేశారు. తాను వెంకటేశ్వర స్వామి వారి భక్తుడిని అని ఆయన అన్నారు. తమ కుటుంబానికి స్వామి వారు ఇలవేలుపు అన్నారు. ఆయన సేవలో తరించే అదృష్టం వస్తుంది అనుకుంటే ఎవరు కాదనుకుంటారు అని ప్రశ్నించారు. తనకు మంత్రివర్గంలో స్థానం దక్కకపోవడం పట్ల ఆయన ఒకింత అసంతృప్తిని వ్యక్తం చేసే లాగానే మాట్లాడారు. ప్రజలు అయితే తాను కచ్చితంగా మంత్రిని అవుతాను అనుకున్నారని తనకు కీలకమైన శాఖను కూడా ఇచ్చేసారు అని ఆయన అన్నారు. అయితే ఎవరిని మంత్రిగా తీసుకోవాలి అన్నది నాయకుడి ఇష్టమని ఆ విధంగా చూస్తే తనకు మంత్రి పదవి దక్కలేదని అన్నారు. అయితే తాను స్పీకర్ కావాలన్నది కూడా ప్రజల కోరికే అని అన్నారు. కానీ ఆ పదవి రాలేదని తనకు ఆ విషయంలో ఎలాంటి బాధా లేదని అన్నారు. తనకు పదవుల కంటే ప్రజాభిమానమే ముఖ్యమని తాను రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలు అభిమానంగా పలకరిస్తారు అని అన్నారు.

## సాగుతోంది

వైసీపీకి చెందిన వారే అని టీడీపీ ట్వీట్ చేసింది. అసలు వారు ఏపార్టీకి చెందినవారు అనే సంగతి పక్కనపెడితే... ఇది అత్యంత హేయమైన, ఘోరమైన, పాశవికమైన చర్య అని అంటూ స్పందిస్తున్నారు ప్రజానికం. ఈ సమయంలో జగన్ స్పందించారు. ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. అవును... వినుకొండలో జరిగిన పాశవిక ఘటనపై ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇందులో భాగంగా... రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని.. లా అండ్ ఆర్డర్ అనేది ఎక్కడా కనిపించడమే లేదని.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీని అణగదొక్కాలన్న కోణంలోనే ఈ దారుణాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే క్రమంలో... కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందని ఫైర్ అయ్యారు. ఇక, నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అని చెప్పిన జగన్... నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ఇదే సమయంలో... ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు.. రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు జగన్. ఇదే క్రమంలో... ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. పోలీసు యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారని.. ఫలితంగా నేరగాళ్లు, హంతకులూ చెలరేగిపోతున్నారని అభిప్రాయపడ్డారు.

## నల్లారి కిరణ్

కాలం పాటు సైలెంట్ అయ్యారు. అయితే ఇపుడు ఆయన మళ్లీ జనంలోకి వస్తేనే గుర్తింపు ఉంటుందని అంటున్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉంది. ఆయన సీనియర్ మోస్ట్ నేతగా ఉన్నారు. దాంతో కిరణ్ కుమార్ రెడ్డి ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషి చేయడానికి ఇదే తగిన సమయం అని అంటున్నారు. అంతే కాదు రాయలసీమలో ఆయనకు ఉన్న పట్టుని నిలుపుకోవడానికి కూడా ప్రయత్నించాలి కదా అని అంటున్నారు. రాజంపేట నుంచి పోటీ చేశారు, ఓటమి పాలు అయిన తరువాత అయినా ఆ నియోజకవర్గానికి వచ్చి కేడర్ కి తాను ఉన్నాను అని భరోసా ఇస్తేనే కదా తరువాత ఎన్నికల్లో అయినా గెలుపు పిలుపు వినిపిస్తుంది అని అంటున్నారు. ఇక ఆయన గెలుపు కోసమెంతో కృషి చేసిన వారికి కూడా భరోసా ఇవ్వాలి కదా అని కూడా అంటున్నారు. బీజేపీలో చూస్తే కష్టపడి పనిచేసిన వారికే పదవులు ఇస్తారు. కిరణ్ కి టికెట్ ఇచ్చారూ అంటే అది ఆయన సీనియారిటీని గుర్తించే. అయితే ఆయన హైదరాబాద్ లోనే ఉంటూ ఎన్నికలప్పుడే రాజకీయం అనుకుంటే ఇబ్బంది అవుతుందని అంటున్నారు. మరో వైపు నల్లారి చురుకుగా ఉండాలని ఆయన అనుచరులు భావిస్తున్నారు.

## కొడాలి నాని అరెస్టు ?

శరత్ థియేటర్‌ను అక్రమంగా అధీనంలోకి తీసుకుని పార్టీ కార్యాలయాన్ని నడిపిన అంశంపై పోలీసులకు ఫిర్యాదు అందింది. గుడివాడ ఎమ్మెల్యే ఆ థియేటర్ కు నాని చెరనుంచి విముక్తి కలిగించి సొంత దారులకు అప్పగించారు. అలాగూ కొడాలి నానిపై పలు ఫిర్యాదులు ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం (జులై 17) అర్థరాత్రి దాటిన తరువాత గుడ్లవల్లేరు సమీపంలో అదుపులోనికి తీసుకున్నారు. అయితే పోలీసులు మాత్రం ఆయన అరెస్టును ధృవీకరించడం లేదు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు పట్ల కోన హర్షం



**మండపేట టౌన్,** విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తూ మంత్రి వర్గం లో నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కొన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. మండపేట లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసి వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 20 22 రద్దు చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రద్దు చేస్తామన్న హామీ నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోన కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నో ప్రభుత్వాలు పాలనచేసాయన్నారు. ఏనాడు వాళ్ల పోటోలు పాస్ బుక్ పై చూడలేదన్నారు.వైసీపీ రాజముద్రలా వారి ఫోటోలు వేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## ఇప్పుడున్నది ప్రజా ప్రభుత్వం

తెలిసిందే. అయితే... అది తన ఇంటికో, గెస్ట్ హౌస్ కో పరిమితమైతే పర్లేదు.. అసెంబ్లీకి కూడా అనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అవును... మూడు రాజధానుల పేరు చెప్పి వైఎస్ జగన్ అమరావతి రాజధానిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన సంగతి తెలిసిందే. దీంతో... అమరావతి రైతులు ఐదేళ్ల పాటు ఉద్యమించారు. రాష్ట్ర భవి ష్యత్తును కాపాడాలంటూ నిరసన వ్యక్తం చేశారు.. పాదయాత్రలు చేశారు.. తమ నిరసన స్వరాన్ని హస్తినకు వినిపించే చర్యలకూ ఉపక్రమించారు. ఈ సమయంలో జగన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వారి నిరసన కార్యక్రమాలను వీలున్నంత మేర ఎక్కడికక్కడ అణచివేసే ప్రక్రియ చేపట్టింది. ఈ నేపథ్యంలో రైతులు అసెంబ్లీని ముట్టడిస్తున్నట్లు ప్రకటించడంతో.. అప్పటి వైసీపీ ప్రభుత్వం రాత్రికి రాత్రి అసెంబ్లీకి ఉన్న రెండో గేట్ ను మూసేసింది. దానికి అడ్డంగా పటిష్టమైన గోడను కూడా కట్టేసింది. కొత్తగా చూసినవారు అక్కడ గేటు ఉందంటే నమ్మలేని పరిస్థితి ఏర్పడేలా గోడను నిర్మించారు. ఈ సమయంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ తాజాగా ఆ గోడను కూల్చేయాలని, తిరిగి రెండో గేటును పునరుద్దరించాలని అధికారులు ఆదేశించారు. దీంతో ఈ గేటు మూసేస్తూ కట్టిన గోడను అధికారులు కూల్చివేశారు.

## షర్మిలపై నేతల విమర్శలు?

ఆరోపణలు చేశారు. వీరిద్దరూ డబ్బులు తీసుకుని తమకు నచ్చినవారికి సీట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. తద్వారా పార్టీ ప్రతిష్టకు, నాయకత్వానికి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి వైఎస్ షర్మిల ఒంటెద్దు పోకడలే కారణమని పద్మశ్రీ, రాకేశ్ రెడ్డి బహిరంగంగానే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమె సొంత నిర్ణయాల కారణంగా పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో సమర్థులకు టికెట్లు ఇవ్వకుండా.. డబ్బులు ఇచ్చినవారికి టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. అలాగే ఎన్నికల సందర్భంగా తెలంగాణ, కర్ణాటకల నుంచి ఏపీకి పార్టీ తరపున నిధులు అందాయని.. అయితే వాటి లెక్కల విషయం షర్మిల చెప్పడం లేదని మరికొంతమంది నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఏపీలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిధులు అందజేసిందని.. అయితే వీటిని ఎలా ఖర్చు చేశారు, ఇంకా ఎంత మిగిలాయనే అనే లెక్కలు షర్మిల చెప్పడం లేదని కొందరి నేతల ఆరోపణగా ఉందని అంటున్నారు. పార్టీలో ఉన్న సీనియర్ నేతలు సైతం షర్మిల వ్యవహార శైలిపై గుస్సాగా ఉన్నారని తెలుస్తోంది. వీరిలో కొందరు పార్టీ మారిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికల్లో సీట్లు దక్కని వైసీపీ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని షర్మిల వారికి సీట్లు ఇచ్చారు. అలాగే పాతతరం కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రులు చింతామోహన్, జేడీ శీలం, పల్లంరాజు, రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్ వంటివారు పార్టీలో కొనసాగుతున్నారు. వీరిలో కొంతమంది కూడా షర్మిల పనితీరు పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు తనపైన తీవ్ర ఆరోపణలను చేసిన ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు.. సుంకర పద్మశ్రీ, రాకేశ్ రెడ్డిలను తాను పట్టించుకోబోనని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. వీరి సంగతి అధిష్టానమే చూసుకుంటుందన్నారు. ఈ మేరకు ఏపీ పీసీసీ క్రమశిక్షణా సంఘం వీరు బహిరంగంగా చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని షోకాజు నోటీసులు జారీ చేసింది. అయితే తమకు షోకాజు నోటీసులు జారీ చేసి తొలగించే అధికారం ఏపీ పీసీసీకి లేదని పద్మశ్రీ, రాకేశ్ రెడ్డి చెబుతున్నారు. ఏఐసీసీకి మాత్రమే తమను తొలగించే అధికారం ఉందని స్పష్టం చేస్తున్నారు. రాహుల్ గాంధీకి షర్మిల ఫిర్యాదుల నేపథ్యంలోనే ఇలా జరిగిందని టాక్ నడుస్తోంది. మరోవైపు పార్టీకి సంస్థాగత ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ఎన్నికలు పూర్తయి కొత్తవారు వచ్చేవరకు వీరిని తొలగించారని ఒక ప్రచారం జరుగుతోంది.

## కుష్టువ్యాధి నిర్మూలనకు చర్యలు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కుష్టువ్యాధి నిర్మూలన చర్యలకు సంబంధించి వివిధ శాఖల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టువ్యాధి గుర్తింపు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి గొడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తికి కారణాలను గుర్తించి, వాటిని నివారించాలన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తి చెందడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కుష్టువ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని చాలావరకు అరికట్టవచ్చునని, వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చునని సూచించారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ వ్యాధి కారణాలు, చికిత్స, నివారణా చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలలో ప్రతీ విద్యార్థినీ తనిఖీ చేసి, స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. కుష్టువ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా కుష్టువ్యాధి నివారించవచ్చునని, అలాగే ఈవ్యాధిని ఎండీటి చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతీ ఇంటిలో సర్వే జరగాలని స్పష్టం చేశారు. జిల్లా ఆసుపత్రుల్లో కూడా తమవద్దకు వచ్చే రోగుల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటివద్దకు వచ్చే ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, తమ దేహంపై స్పర్శలేని మచ్చలు, వ్యాధి ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే వివరాలను వారికి తెలియజేసి, కుష్టురహిత జిల్లాగా మార్చేందుకు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

కుష్టువ్యాధి లక్షణాలు ఇవే:

చర్మంపై స్పర్శ, నొప్పి, దురద లేని మచ్చలు. చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు. చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు. కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం. కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం నొప్పిగా ఉన్న నరములు, చేతులు, పాదాలు, నరాల్లో తిమ్మిర్లు. అరిచేతులు, పాదాలు స్పర్శ లేకపోవడం,పొడిబారిపోవడం. చేతులు, పాదాల్లో నొప్పి తెలియని గాయాలు, పుండ్లు. చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం. చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం. చేతులనుంచి వస్తువులు జారిపోవడం. మణికట్టు లేదా మడమను పైకి లేపలేకపోవడం కాళ్లనుండి చెప్పులు జారిపోవడం. ఈ సమన్వయ సమావేశంలో మూడవ అడిషనల్ జిల్లా జడ్జ్ పి.కమలాదేవి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. జె.నరసింహ నాయక్, జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణాధికారి డా.ఆర్ రమేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి డీ.నాగార్జున, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## ధరల మంట

తాజాగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల్లోనూ ఆహార ద్రవ్యోల్బణం పైపైకి ఎగబాకుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ గణాంకాల ప్రకారం టోకు ధరల ద్రవ్యోల్బణం జూన్ నెలలో 16 నెలల గరిష్ట స్థాయికి చేరింది. దీనిలో అధిక వాటా ఆహార ధరలదే కావడం గమనార్హం. ఈ స్థాయిలో హెూల్‌సేల్ మార్కెట్లో ధరల పెరుగుదలపై ఆర్థిక రంగ నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి, మోడీ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలోనూ ధరలను అదుపు చేయడానికి చేసిందేమీ లేదు. కరోనా సమయంలోనూ, ఆ తరువాత కూడా కార్పొరేట్ల సేవలో మునిగి తేలడంతో 2023 సంవత్సరంలో ఆహార ద్రవ్యోల్బణం మొదటిసారి 8 శాతం దాటింది. ఎన్నికల ముందు ధరలను అదుపు చేస్తున్నట్లు, ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినట్లు తిమ్మిని బమ్మి చేసే ప్రచారాన్ని చేపట్టినప్పటికీ అది అవాస్తవమని తేలిపోయింది. ఇక అట్టహాసంగా చెప్పుకుంటున్న మోడీ 3.0 ప్రభుత్వ హయాంలోనూ గత విధానాలే కొనసాగుతున్నాయని చెప్పడానికి తాజా గణాంకాలే నిదర్శనం. మూడవ సారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టి నెల రోజులు దాటింది. ఈ నెల రోజుల పాలనలో ఆయన గానీ, ఆయన మంత్రి వర్గ సహచరులు గానీ ప్రజానీకపు మూలుగలను పీల్చి పిప్పి చేస్తున్న ధరాభారంపై కనీస చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల వరుసగా నాలుగు నెలల పాటు టోకు ధరల సూచీ పైపైకి ఎగబాకి మే నెలలో 2.61 శాతానికి చేరుకుంది. జూన్ నెలలో ఏకంగా 16 నెలల గరిష్ట స్థాయి 3.36 శాతానికి పెరిగింది. ఆహార ధరల ద్రవ్యోల్బణం 10.87 శాతానికి చేరింది. తాజా గణాంకాల ప్రకారం జూన్ నెలలో ధరలు 93.35 శాతం పెరిగాయి. బంగాళాదుంపలు 66.37, కూరగాయలు 38.76, తృణ ధాన్యాలు 9.27, పండ్లు 10.14, గోధుమలు 6.25 శాతం చొప్పున ధరలు పెరిగాయి. పప్పుల ధరలు కొంత తగ్గిన్నట్టు కనిపిస్తున్నప్పటికీ అంతకు ముందు అవి పెరిగిన దానితో పోల్చుకుంటే ఈ తగ్గుదల నామమాత్రమే. తయారీ రంగంలోనూ జూన్ నెలలో టోకు ధరలు మరింత పెరిగాయి. మే నెలలో 0.78 శాతంగా ఉన్న తయారీ రంగ టోకు ద్రవ్యోల్బణం జూన్ నెలలో 1.43 శాతానికి పెరిగింది. ఇది భారీ పెరుగుదలగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. కలప వస్తువులు 3.17 శాతం, రబ్బరు 1.34 శాతం, ప్రాథమిక లోహాలు 1.06 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అదేవిధంగా ఫ్యాక్టరీలలో తయారు చేసే ఆహార ఉత్పత్తులు 4.28 శాతం, పానీయాలు 2.07 శాతం పెరిగాయి. వివిధ అంతర్జాతీయ పరిణామాల కారణంగా తయారీ రంగంలో ధరల పెరుగుదల మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. టోకు ధరల్లో చోటు చేసుకుంటున్న ఈ పెరుగుదల ప్రభావం రిటైల్ మార్కెట్‌పై మరింత ఎక్కువగా పడనుంది. ఒక అధ్యయనం ప్రకారం రాబోయే రోజుల్లో సామాన్య ప్రజానీకం మరింత తీవ్రంగా ధరాఘాతానికి గురికానున్నారు. రెండు రోజుల క్రితం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదికలో రిటైల్ ద్రవ్యోల్బణం రానున్న కొన్ని నెలల పాటు దేశ వ్యాప్తంగా సగటున సుమారు 5 శాతం ఉంటుందని పేర్కొంది. దేశమంతా విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న అంచనా ఆధారంగా ఎస్‌బిఐ ఈ నిర్ధారణ చేయడం గమనార్హం. వేసవిలో పండిన ఆహార ఉత్పత్తులే ప్రస్తుతం మార్కెట్లోకి వస్తున్నాయని అందువల్ల ఆగస్టు నెలాఖరు వరకు ఆహార ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చే అవకాశం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు విస్తారంగా పడి, వర్షాకాలపు పంటలు, కూరగాయలు విరివిగా మార్కెట్‌లోకి వస్తే ఈ పరిస్థితి మారుతుందని ఆ వర్గాలు అంటున్నాయి. అయితే, వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం జులై 17వ తేది (బుధవారం) నాటికి దేశ వ్యాప్తంగా 11 వాతావరణ సబ్ డివిజన్లలో తక్కువ వర్షపాతం నమోదైంది. 20 నుండి 59 శాతంగా ఈ తగ్గుదల నమోదైంది. ఆహారపంటలు పండించే పంజాబ్ వంటి రాష్ట్రంలోనూ వర్షపాతం తక్కువగా ఉంది. అంటే భవిష్యత్‌లోనూ ధరల మంట తప్పని స్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ధరలను అదుపు చేయడానికి ప్రభుత్వాలు అనుసరించే విధానాలే కీలకం. కార్పొరేట్లకు పెద్దపీట వేసే మోడీ ప్రభుత్వాన్ని ప్రజా ఉద్యమాలతోనే ఆ దిశలో నడిపించగలం!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

### ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని

# సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్

**ఒంగోలు, విశ్వంవాయిస్ :** ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఒంగోలు మండలం, యరజర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, కేంద్రం నిర్వహణ తదితర వివరాలను పంచాయితీ అధికారులను అడిగితెలుసుకున్నారు. గ్రామంలోని నివాస ప్రాంతాల నుండి చెత్తను సేకరించి తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వర్మి కంపోష్టును తయారు చేయడం జరుగుతుందని, తయారైన వర్మి కంపోష్టు ను కిలో పది రూపా యలకు అమ్మడం జరుగుతుందని పంచాయతీ అధికారులు, కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెత్త నుండి సంపద సృష్టించి గ్రామ స్థాయిలోనే ఆదాయ వనరులను సృష్టిం చేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో తోడ్పతాయని, ఈ కేంద్రాల నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామ సచివాలయ నిర్వహణకు సంబంధించిన వివిధ విభాగాలకు సంబంధించిన రిజిష్టర్లు, సిబ్బంది అటెండెన్స్, వర్క్ ఎస్టిమేషన్ రిజిస్టర్, తనిఖీ రిజిష్టరు, జనన, మరణాల నమోదు రిజిస్టర్, నగదు నిర్వహణకు సంబం ధించి రిజిస్టర్ తదితర రికార్డులను, రిజిస్టర్స్ ను పరిశీలించారు. ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారా లేదా ఖజానాకు జమ చేస్తున్నారా లేదా అని సిబ్బందిని అడగగా, ఆస్తి పన్ను వసూలు చేస్తున్నామని, కొందరు ఆన్ లైన్ ద్వారా జమచేస్తున్నారని, మరి కొంతమంది నగదు రూపంలో చెల్లిస్తున్నారని, వసూలైన నగదును ఎప్పటి కప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నట్లు సచివాలయ సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం వర్షాలు సీజన్ ప్రారంభ మైనందున త్రాగునీరు కలుషితమై జ్వరాలు, అతిసార తదితర వ్యాధులు వచ్చే అవకాశం వుందని, ప్రజలకు అందించు త్రాగు నీటిని కచ్చితంగా టెస్టింగ్ చేయడంతో పాటు వాటర్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందు బాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది



లేకుండా మెరుగైన సేవలు అందించాలని, రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు పారదర్శకంగా అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరి శీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సంబం ధించిన వివరాల రిజిస్టర్స్ ను ఆన్ లైన్ నమోదు వివరాలను పరి శీలించారు. పిల్లల బరువు కు సంబంధించి వివరాలు రిజిస్ట ర్స్‌లో సక్రమంగా నమోదు చేయకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రిజిస్టర్స్ నిర్వహణ కచ్చితంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, భోజనాన్ని తిని రుచి చూశారు. పిల్లల కు పెట్టే భోజనం నాణ్యతతో వుండటంతో పాటు ప్రభుత్వం నిర్దేశిం చిన విధంగా మెనూను కచ్చితంగా అమలు చేయాలని అధికా రులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అందచేస్తున్న స్కూల్ యూనిఫాం మరియు బూట్లు, పాఠ్యపుస్తకాలు ఇచ్చారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాజరు ఆన్ లైన్ నమోదు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ సంధర్భంగా ఉపాధ్యాలను ఆదేశించారు. కలెక్టర్ వెంట గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ అధికారి డి.పి.ఓ ఉషారాణి, ఈ.ఓ.పి.ఆర్డి రమణమ్మ, తహశీల్దార్ సుజన కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

### అవినీతికి ఆలయం - నిలయం

# గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం





ధృవీకరణ పత్రము

ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, జయరాంపురం గ్రా... అవిజ అరుణ కుమారి భర్త చంద్రపాల్ (లేట్) అనువారికి అంబవరం... చేరిన జయరాంపురం గ్రామ సర్వేనెంబరు : 643-4 రులో త... 17.7 అడుగులు, ఉత్తర - దక్షిణం 42.10 అడుగులు కొలతల... చదరపు అడుగులు లేక 82.79 చదరపు గజములు వైశాల్యము ఖ... 297.36 చ..అ..ల్లో డోర్‌నెంబరు : 2-49ఎ, అసెస్మెంట్ నెం:402 ... ఈ క్రింద తెలుపబడిన హద్దులకు లోబడి వున్నది.

ఇందుకు హద్దులు ::

| | | |
|---|---|---|
| తూర్పు | :: | నా తాలూకు స్థలం & రస్తా. |
| పడమర | :: | గుర్రాల లాజర్ ఇల్లు. |
| ఉత్తరం | :: | చీకటి పెద్దరంగయ్య స్థలం. |
| దక్షిణం | :: | తురక వెంకటేశ్వర్లు భూమి. |

ఈ సర్టిఫికేట్ నాచే తయారు చేయబడి పూర్తి వివరములు ప... దహరించిన స్థిరాస్థి అవిజ అరుణ కుమారి భర్త చంద్రపాల్ (లేట్) గా... వారసత్వా రిత్యా సంక్రమించి ఇప్పటి వరకు అవిజ అరుణ కుమారి (లేట్) గారి ఆధీనములో ఉన్నదని ధృవీకరించి నాచే సంతకము... మంజూరు చేయడము అయినది.

**ఒంగోలు, విశ్వం వాయిస్ :** ఎలా బతకాలన్న మనిషి మొదటి అడుగు ఆలోచనతో వేస్తాడు. తర్వాత బాగా బతకాలనుకుంటాడు. అందుకు డబ్బు సంపాదించుకోవాలనుకుంటాడు. ఆ తర్వాత అధికారం వస్తే బాగుంటుంది అనుకుంటాడు. దానితో సంతృప్తి పడకుండా ఇంకా సంపాదించాలని ఆలోచిస్తాడు. పైకి మాత్రం సంతోషంగా నటిస్తాడు. అక్రమ సంపాదన ఎలా సంపాదించాలని ఆలోచనతో అక్రమాలకు తెర లేపుతాడు. ఇదే నిదర్శనం? ఆదర్శం.? గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యా లయం జిల్లా కేంద్రానికి సుమారుగా 150 కిలోమీటర్లు ఉంటుంది . జిల్లా ఉన్నతాధికారులు గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసినట్లయితే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వస్తాయని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు . గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసే ఓ చిరుద్యోగి అక్రమాలకు తెరలేపి ప్రభుత్వ భూములు కూడా సర్వే నెంబర్లు మార్పు చేసి ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు కార్యాలయానికి వచ్చే క్రయ ,విక్రయదారులు చెప్పుకోవటం గమనార్హం . గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఓ చిరుద్యోగి, మాత్రం అవినీతికి పురుడు పోస్తూ నిజాయితీగా పనిచేస్తూ అవినీతికి ఆమడ దూరంలో ఉంటున్న ఉద్యోగుల మీద ప్రైవేటు వ్యక్తులు ద్వారా రాయబారం పంపి జిల్లా రిజిస్టర్ కార్యాలయం శాఖ అధికారులకు ఫిర్యాదులు పంపిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శలు ఎత్తుతున్నాయి . గిద్దలూరు మండలం , అంబవరం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే .నెం.643 /4 గ్రామకంఠం అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు చేసి లక్షల

#### కాసులు కురిపిస్తే రిజిస్ట్రేషన్

రూపాయలు నగదు క్రయవిక్రయదారుల వద్ద నుండి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం . ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటినుండి దస్తావేజులను క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే అక్రమాలు ఎన్నో వెలుగులోకి వస్తాయని నిజమైన లబ్ధిదారుకు న్యాయం చేకూరుతుందని క్రయవిక్రదారులు అంటున్నారు . గిద్దలూరు రిజిస్ట్రేషన్ శాఖ అంటేనే అవినీతికి కంచుకోటలా ఉన్నదని అంటున్నారు. ఆ కార్యాలయంలో పెత్తందారులు పెత్తనం చేయాలి . కింది స్థాయి ఉద్యోగులు కూడా చేస్తుంటారు . ఆ శాఖలో బాగా పలుకుబడి ఉన్న ఉద్యోగులు మాత్రం గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఎంచుకుంటారు. అవినీతి అక్రమాలు ఎన్ని చేసినా తనిఖీలు , విచారణ చేపట్టరు కాబట్టి గిద్దలూరు కార్యాలయానికి మొగ్గ చూపుతారు . ఎనీవేర్ కింద ఎన్ని దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేశారు . పరిశీలించినట్లయితే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు. ఆ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ గత తొమ్మిది నెలల నుండి ఇన్చార్జి సబ్ రిజిస్టర్ (ఎఫ్.ఎ.సి ) పనిచేస్తున్న అధికారి దస్తావేజులను పరిశీలించినట్లయితే వందల ఎకరాలు ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ చేసినట్లు వెలుగులోకి వస్తుందని కార్యాలయంలో సిబ్బంది చెప్పుకోవడం గమనార్హం . ఆ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ ఆడే ఆట దాగుడు మూతలాగా ఉంది . పత్రికలో ప్రచురిస్తే ఏమవుతుంది ? మనము చేయాల్సింది మనం చేస్తున్నాం ? ఆ చిరుద్యోగి దెబ్బకి ఎంతటి నిజాయితీ అధికారైన తలవంచాల్సిందే . లేనిపక్షంలో ఏదైనా ఒక సమస్యను సృష్టించి భయభ్రాంతులకు గురి చేస్తూ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేపిస్తాడు అని విమర్శలు ఉన్నాయి . ఆ చిరుద్యోగి అక్రమ సంపాదన కోట్లు సంపాదించడని ఆ కార్యాలయ సిబ్బంది చెప్పుకుంటున్నారు . అంబవరం గ్రామ రెవెన్యూసర్వే .నెం.643 /4 వీఆర్వో ఈశ్వర్ రెడ్డి గ్రామ కంఠ భూములకు ఎన్ .ఓ .సి పత్రము నేను ఇవ్వలేదని చెపుతున్నాడు . నకిలీ ఎన్.ఓ.సి పత్రాలు సృష్టించి గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం తీసుకొని వచ్చి అడిగినంత నగదు ముట్ట చెబితే క్షణాల్లో రిజిస్ట్రేషన్ పక్కనే పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం మార్కాపురం జాయింట్ -2 పనిచేస్తున కె.వి రాధాకృష్ణమూర్తిని గిద్దలూరు సబ్ రిజిస్టర్ (ఎఫ్.ఎ. సి) గా నియమించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్జన ధ్యేయంగా పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని క్రయ విక్రయ దారులు అంటున్నారు . ఉన్నతాధికారులు స్పందించి గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగే అవినీతి అక్రమాల మీద తగు చర్యలు తీసుకోవాలంటున్నారు.

### ఆదివాసి విద్యార్థిని పై లైంగిక వేధింపులకు గురిచేసిన

# లెక్చలర్ను తక్షణమే ఉరితీయాలి

#### ఆదివాసి జేఏసీ డిమాండ్



**అల్లూరి జిల్లా, దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసి విద్యార్థినిపై లైంగిక వేధింపులు గురిచేసిన లెక్చరర్ కుక్కల రామకృష్ణ ను తక్షణమే ఉరితీయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఆదివాసి విద్యార్థిని పై లైంగిక వేధింపులకు గురుచేసిన కామర్స్ లెక్చరర్ కుక్కల రామకృష్ణను తక్షణమే ఉరితీయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రోజు రోజుకి ఆదివాసి విద్యార్థినులకు,రక్షణ లేకుండా పోతుందన్నారు. కావున ఆదివాసి విద్యార్థిని పై లైంగిక వేధింపులకు గురి చేసిన కీచక లెక్చరర్ కుక్కల రామకృష్ణను తక్షణమే ఉరితీయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూమ్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

### ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు

# సరఫరా చేయాలి



**ఒంగోలు, విశ్వంవాయిస్ :** అదికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను సూర్య / ఒంగోలు / కొండపి మండల కేంద్రంలో వున్న గ్రామీణ రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. 40 కోట్ల రూపాయలతో ఈ త్రాగునీటి పథకంను చేపట్టడమైనదని, కొండపి మండల కేంద్రంతో పాటు 27 అవాస గ్రామాలకు ఈ పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని అధికారులు, కలెక్టర్ కు వివరించడమైనది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ త్రాగునీటి పథకంనకు సంబంధించిన రాపిడ్ శాండ్ ఫిల్టర్స్ యూనిట్ ను, పంపు హౌస్ ను, వాటర్ టెస్టింగ్ ల్యాబ్ ను మరియు సంబంధిత రిజిష్టర్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు వాటర్ శాంపిల్స్ ను టెస్ట్ చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం కొండపికు సంబంధించి చెత్త డంప్పింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమం పటిష్టంగా అమలు జరగాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఈ మర్దన్ ఆలీ, తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎం.పి.డి.ఓ నాగమణి, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూడు రోజుల వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

#### ఏ సమస్య తలెత్తినా మా దృష్టికి తీసుకురండి.. ఆరోగ్యం పట్ల అశ్రద్ద వద్దు.. ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాబోయే మూడు రోజులు కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించడం జరిగిందని, అందువల్ల చాలా అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. మూడు రోజుల వర్షాల విషయమై నగర పాలక సంస్థ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయని, వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పనులు జరిగే ప్రాంతాల్లో ప్రమాదకరం అనిపిస్తే ప్రజలకు తెలిసేలా హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించామన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న మేజర్ డ్రైన్లపై శ్లాబ్‌లు వేయాలని అధికారులకు సూచించామన్నారు. గత పాలకుల నిర్వాకం వల్ల డ్రైనేజీలు రోడ్డుకు సమాంతరంగా ఉండడం అంతే సమాంతరంగా వర్షపు నీరు రోడ్లపై కూడా ప్రవహిస్తుండడంతో ప్రజలు ప్రమాదాల బారి పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో ఇంజనీరింగ్ విభా గం వారు తగిన చర్యలు చేప ట్టాలని సూచించామని, అలాగే ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో పాటి చిన్న వర్షాలకే నగరం మొత్తం నీట మునిగేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు కనిపించడం లేదన్నారు. గత నెల రోజులుగా డ్రైనేజీల్లో పూడికలు తీయించడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు తాము తీసుకున్న చర్యలే కారణమన్నారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించామన్నారు.

**డయేరియా ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :** డయేరియా ప్రభలకుండా నియంత్రణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో డయేరియా వలన ప్రజల ఆరోగ్యం క్షీణించడం మనం గమనిస్తున్నామన్నారు. ఇది గమనించి రాజమండ్రి నగరంలో ముందుగానే అప్రమత్తమై డయేరియా కేసులు నమోదు కాకుండా కార్యాచరణతో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం తెలుసుకోవడం వారికి తగు జాగ్రత్తలు సూచనలు అందించడంతోపాటు జింక్, ఓఆర్ఎస్ మందులు అందించడం జరుగుతుందన్నారు. డయేరియా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కాచ్చి చల్లార్చిన నీటిని త్రాగాలని, మరి ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలు చేతులు శుభ్రంగా కడుక్కోవడం పరిశుభ్రమైన ప్రాంతంలో ఉండే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరంగా తీర్చిదిద్దేందుకు ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందని ఆ దిశగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలో ఎక్కడ మురుగు నీరు నిలవ లేకుండా మెరుగైన శానిటేషన్ చేస్తున్నామన్నారు. నగర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నిరంతరం ప్రజలతో మేమేకమై పనిచేయడం జరుగుతుందన్నారు.

### ఆర్యాపురం బ్యాంకు ఎన్నికల్లో

# మెంబర్లకు సూచన





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈనెల 20వ తేదీన జరిగే ది ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. పాలకవర్గ ఎన్నికలలో గుర్తింపు కార్డు ఆధార్ కార్డు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వారు జారి చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు విధిగా తీసుకొని వచ్చి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని కొవ్వూరు డివిజనల్ సహకార అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. ఎన్నికల అధికారి వి.కృష్ణకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక దానవాయిపేట ఎస్ కె వి టి ఇంగ్లీష్ మీడియం హై- స్కూల్, వై-జంక్షన్ ఎస్ కె వి టి డిగ్రీ కళాశాలలో 20వ తేదీ శనివారం పోలింగ్ సందర్భంగా మెంబర్లు ఈ సూచనను పాటించి, సహకరించాలని ఆయన కోరారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ జూలై/19/2024

04

www.viswamvoice.com




హెల్మెట్ ధరించండి..

## ప్రమాదాలను అరికట్టండి

**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ బీ:**
రాష్ట్ర హైకోర్టు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ ధరించండి ప్రమాదాలు అరికడదాం అనే నినాదంతో ప్రతి పాడు కోర్టు నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ప్రత్తి పాడు బార్ అసోసియేషన్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ కాటం భాను పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ రాష్ట్ర నాయకులు బుగత శివ బార్ అధ్యక్షులు కుక్కుటేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ ప్రయా ణం చేసేటప్పుడు అతివేగం వలన ప్రమాదాలు జరగడం వలన కుటుంబాలకి దూరమైపోతున్నారని, ప్రధానంగా లైసెన్స్ లేని ప్రయాణం నేరం సీటు బెల్టు ధరించి కారు నడపాలని తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని బుగత శివ అన్నారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ తరపున వేగం వద్దు ప్రాణం ముద్దు సామాజిక భద్రత అందరి బాధ్యత అని ఆయన కోరారు.

తిమ్మరాజు చెరువుకు నీటిని విడుదల చేసిన

## ఎమ్మెల్యే సత్యప్రభ-రాజా




**ఏలేశ్వరం, విశ్వవాయిస్ న్యూస్ :**
నగర పంచాయతీలో గల ఏలేరు జలాశయం గ్యాప్ నెంబర్ 6 ద్వారా తిమ్మరాజు చెరువు కి వంద క్యూసెక్కుల నీటిని ఏలేరు జలాశయం నుండి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇరిగేషన్ అధికారులు గురువారం విడుదల చేశారు. అనంతరం తిమ్మరాజు చెరువు నుండి సుమారు 6500 ఎకరాలరైతుల పంట కాలువలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నీరు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో రమణయ్యపేట నుండి జె.అన్నవరం వరకు అద్వాన స్థితిలో ఉన్న ఆర్అండ్‌బి రోడ్డున ఎమ్మెల్యే పరిశీలించారు. సంభధిత ఆధి కారులను తక్షణమే రోడ్డు మరమత్తు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మ యబాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద బాబు, బొదిరెడ్డి గోపి, మూదినారాయణ స్వామి, పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావు, బుద్ధ ఈశ్వరరావు,యాళ్ల జగదీష్, జగటాపు సూరిబాబు, పసల సూరిబాబు, బస్వా ప్రసాద్, బీజేపీ, జనసేన టీడీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి గుర్తింపు

## సర్వే ప్రారంభం



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
జాతీయ కుష్టువ్యాధి నివారణా పథకం (నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం - ఎన్.ఎల్.ఇ.పి)లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో కుష్టువ్యాధి గుర్తింపు (లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ - ఎల్.సి.డి.సి) సర్వేను గురువారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలంలోని 14 పంచాయతీల పరిధిలోని 16 సచివాలయాల క్షేత్ర స్థాయిలో ఈ సర్వేను ప్రారంభించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్య హడావిడి, హంగామా లేకుండా శంఖవరం, పెదమల్లాపురం, శాంతిఆశ్రమంలలోని ప్రభుత్వ ఆస్పత్రుల క్షేత్ర స్థాయి సిబ్బంది అయిన ఎ.ఎన్.ఎంలు, ఆశ కార్యకర్తలు, మేల్ వాలంటీర్లు ఎవరి ప్రాంతంలో వారు సర్వే కార్యక్రమాన్ని నిరాడంబరంగా ప్రారంభించుకున్నారు. శంఖవరంలోని సచివాలయం 2 పరిధిలోని వైష్ణవ మాన్యం కాలనీలో కార్యదర్శి కోడూరి శంకరాచార్యులు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయనకు ఈ సర్వే విధులతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినప్పటికీ తన పరిపాలనా ప్రాంతం గనుక ప్రత్యేక శ్రద్ధతో 15 గృహాల్లో సర్వే పూర్తయ్యే వరకూ సర్వే సిబ్బంది వెంట ఉండి, ఇక సర్వే గాడిన పడ్డాక నిష్క్రమించారు. నేటి నుంచి ఆగష్టు 2 వరకూ ఈ జరిగే ఈ సర్వేలో ఒక ఎంఎన్ఎస్, ఒక ఆశ (అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ ఏక్టివిస్ట్), ఒక మేల్ వాలంటీరూ ఒక బృందంగా, అలా పలు బృందాలు అన్ని ఇండ్లను, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల వసతి గృహాలనూ సందర్శించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి నమోదు చేస్తున్నారు. ఎఎన్.ఎం. ఆశ, మేల్ వాలంటీర్ కలిసి ఉదయం పూట రోజుకు 20 ఇళ్ళను సందర్శించి ఈ సర్వే చేస్తున్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది అయిన ఎం.ఎల్.హెచ్.పీ లను మాత్రం ఈ సర్వేలో ప్రభుత్వం భాగస్వామ్యం చేయలేదు. పెదమల్లాపురం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ ఉదయం పూట ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం విధులను నిర్వర్తించుకుని మధ్యాహ్నం పూట గౌరంపేట పంచాయతీ పరిధిలోని మాంసంపల్లి జగన్నాధపురం గ్రామంలో కుష్టువ్యాధి గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. రక్షణ పొందండి




### కారులో ప్రయాణిస్తున్న వారు సీటు బెల్టు పెట్టుకోవాలి

**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**
రహదారి భద్రత పట్ల పాదచారులు, ద్విచక్ర వాహనదా రులు కారులో ప్రయాణించే వారు, ప్రతి ఒక్కరు పూర్తి అవగా హన కలిగియుండి సురక్షితంగా ప్రయా ణించాలని రెండవ అదనపు న్యాయ మూర్తి లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ అధ్యక్షులు వి నరేష్ పేర్కొన్నారు . గురువారం స్థానిక కోర్టు ప్రాంగణం నుండి గడియార స్తంభం సెంటర్ వరకు రహదారి భద్రత పట్ల అవగాహన పెంపొందించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రెండోవ అదనపు న్యాయమూర్తి మాట్లాడుతూ 2021 సంవత్సర కేంద్ర మోటారు వాహనాల చట్టం 167A. రూల్ ప్రకారం ప్రజానీకం రహదారి భద్రత పట్ల తీసుకోవా ల్సిన చర్యలను సూచి స్తోందన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈయొక్క అవగాహన ర్యాలీలను నిర్వహించడం ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించే టప్పుడు తనంతట తానే వాహనం మీద నుండి జారిపడిన ప్రమాదం పొంచి ఉంటుందని అదేవిధంగా ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న ప్రయాణికులు కూడా తప్పని సరిగా( హెల్మెట్) శిర ప్రాణం ధరించాలన్నారు. అదేవిధంగా శిరస్త్రాణాలు ఐఎస్ఐ మార్కు కలిగి నాణ్యమైనవి మాత్రమే వాడాలని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ యంత్రాంగం కూడా రద్దీ కూడళ్ల వద్ద భద్రత పరమైన చర్యలు పటిష్టం చేయాల ని ఆయన సూచించారు .రహదారి భద్రత యొక్క ఎలక్ట్రానిక్ పర్య వేక్షణ లో భాగంగా సీసీ కెమెరాలు ఎలక్ట్రానిక్ పరికరాలు అమర్చి నిత్యం పర్యవేక్షణ చేపట్టి ప్రమాదాలను గుర్తించి వాటికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు గైకొనాలన్నారు. కారులో ప్రయాణిం చేవారు డ్రైవర్తో పాటుగా అందరూ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలలో ముఖ్యంగా స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్ టెలివిజన్ కెమెరా, డాష్ బోర్డ్ కెమెరా, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ లతో ఏర్పాటు చేయాల న్నారు. అధిక సాంద్రత గల ఎక్కువ జనాభా సంచరించే ప్రధాన కోడళ్ళ వద్ద ఎలక్ట్రానిక్ అమలు పరికరాలన్ని ఎలాంటి అడ్డంకి లేకుండా ఏర్పాటు చేయాలన్నారు రహదారిపై రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా జీవితాలపై ఎవరూ చెలగాటమాడ కుండా పటి ష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు తదనుగుణంగా ప్రమాదాలు నివారించాలన్నారు. రహదారిపై ప్రమాదాలు సంభ వించినప్పుడు నాకెందుకులే అని వెళ్ళిపోకుండా రహదారి ప్రమాద బాధితులను రక్షించడంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్షణ పరంగా చర్యలు తీసుకోవాలని అందుకు రూ 10,000 వరకు పారితోషకం పొందవచ్చునని ఆయన స్పష్టం చేశారు. రహదారి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు భాగస్వామ్యం వహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజనల్ రెవిన్యూ అధికారి జి కేశవర్ధన రెడ్డి పోలీస్ ఉన్నతా ధికారులు రవాణా శాఖ అధికారులు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఆటో రిక్షా డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడిసి ముద్దయిన రాజమహేంద్రవరం

### 8 గంటలపాటు కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలు • ఎడతెరిపి లేని వర్షానికి మూతపడ్డ వ్యాపారాలు










**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా గడిచిన రెండు రోజులుగా విస్తారంగా కురు స్తున్న వర్షాలకు రాజమహేంద్రవరం నగరం తడిసి ముద్దయింది. ముసురు కమ్మి, ఎడతెరిపి లేకుండా గురువారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. చాలా ప్రాంతాల్లో రోడ్లు పాడైపోవడం, రోడ్డు పని చేసినా చివరిలో వదిలియడం వంటి కారణాలతో ఇప్పటి వర్షానికి ఎక్కడిక్కడ నీటి మడుగులను తలపిస్తున్నాయి. ఎక్కడ గుంత ఉందో ఎక్కడ సజావుగా ఉందో తెలియని దుస్థితి నెలకొంది. రోడ్ల మీది నుంచి వాహనాలు దూసుకురావడంతో గుంటల్లో మురికి నీరు పాదచారులపై పడి, దుస్తులు పాడై, ఇబ్బందులు పడ్డారు. పనులు మీద వెళ్లి వర్షానికి చిక్కుకుని, తమ వాహనాలు మోకాల్లోతు మునిగిపోవడంతో నానా కష్టం మీద బయటపడ్డారు. ఇందులో మార్గాని ఎస్టేట్‌లో మీడియా సమావేశానికి హాజరై తిరిగి వస్తూ మీడియా వాళ్ళు కూడా వర్షానికి చిక్కుకున్నారు. కంబాల చెర్వు, హైటెక్ బస్టాండ్, స్టేడియం రోడ్డు, విఎల్ పురం తదితర ప్రాంతాల్లో నీరు రోడ్డుపై చేరడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతు న్నారు. తెరిపి ఇచ్చినట్లే ఇచ్చి మళ్ళీ వర్షం పడు తుండడంతో చాలామంది ఇళ్లకే పరిమితమ య్యారు. వర్షానికి ఎవరూ రాకపోవడం వంటి కారణాలతో వ్యాపార సంస్థలు కూడా చాలా చోట్ల మూతపడ్డాయి. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు రాజమండ్రి అర్బన్ లో 11. 4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వగా, రాజమండ్రి రూరల్లో 22. 2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. ఈరోజు పడిన వర్షం చూస్తే, రెండు మూడు రెట్లు నమోదయ్యే అవకాశం ఉంది. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బ్యారేజి దగ్గర పెరుగుతున్న నీటిమట్టం:**
ఇక ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అతి భారీ వర్షాలకు సీలేరు నీరుతోడై ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10అడుగులకు చేరింది. గత మూడు రోజులుగా 9.5 అడుగుల వద్ద నిలకడగా ఉన్న నీటిమట్టం గురువారం పెరిగింది. ఇన్ ఫ్లో 1.53లక్షల క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 1.43లక్షల క్యూసెక్కులు ఉంది. పంట కాలువలు ద్వారా 8,700క్యూసెక్కుల సాగినీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.










ధవలేశ్వరం బ్యారేజ్ వద్ద

## 10 అడుగులకు నీటిమట్టం






**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అతి భారీ వర్షాలకు సీలేరు నీరుతోడై తూర్పు గోదావరి జిల్లా ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10అడుగులకు చేరింది. గత మూడు రోజులుగా 9.5 అడుగుల వద్ద నిలకడగా ఉన్న నీటిమట్టం గురువారం పెరిగింది. ఇన్ ఫ్లో 1.53లక్షల క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 1.43లక్షల క్యూసెక్కులు ఉంది. పంట కాలువలు ద్వారా 8,700క్యూసెక్కుల సాగినీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.







వరినారు ఎక్కువ రోజులు నీట మునగకుండా

## తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్:**
రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం వలన వర్షాలు పడే అవకాశం ఉన్న కారణంగా సార్వా నారుమడి,ఆకుమడి దశలో ఉన్న వరి పంట కొసం చల్లిన విత్తనాలు 2,3 రోజుల వయసులో ఉన్నప్పుడు, మూడు రోజుల కన్నా ఎక్కువ రోజులు నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గిపోతుందని ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి తెలిపారు. కాకినాడ జిల్లాలో గత కొద్దిరోజులగా కురుస్తున్న వర్షాలకు వివిధ దశలలో ఉన్న వరి పంట కొన్ని ప్రాంతాల్లో ప్రభావానికి గురవడం జరిగిందని,ఈ దశలో వీలైనంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసివేయడం వల్ల విత్తనం కోర గాలిపోసుకొని ఎటువంటి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు. అలా కాక నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బతింటే తిరిగి విత్తనం చల్లుకోవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు. విత్తిన7నుండి30రోజుల మధ్యలో నారుమడి 5 రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి నారు నీట మునిగిన 5 రోజుల లోపు, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలా చేయాలన్నారు. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తరువాత 5 సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా మరియు ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వలన కొత్తఆకు వచ్చి ఊడ్పుల సమయానికి అందుతుందని,అంతేకాక అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ళ బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కు కున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమమందు గానీ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పంట ఊడ్చిన వెంటనే మరియు పిలక దశలో ముంపుకు గురైనట్లైతే, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తరువాత ఎకరాకు 20 కిలోల యూరియా,20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేసుకోవాలని,ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుందని,మొక్క కోలుకున్న తరువాత కుళ్ళు తెగుళ్ళు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం కలిపి పిచికారీ చేసి రైతులు మంచి దిగబడి పొందాలని ఏ.ఒ పిలుపునిచ్చారు.

# 51 ఎంక్వయిరీ వేయించింది చల్లానే !





**బ్యాంకు పరిరక్షణ కొరకే ఎన్నికల్లో పోటీ**

**ఉన్నతమైన వ్యక్తులతో నందెపు ప్యానల్ మి ముందుకు వచ్చారు ఆశీర్వదించండి**

**శివరామ సుబ్రహ్మణ్యం.. ఓటమి నైరాశ్యంతోనే నాపై ఆరోపణలు**

**చల్లాపై పరువునష్టం దావా వేస్తా : రౌతు సూర్యప్రకాశరావు**

**బ్యాంక్ అభివృద్ధే లక్ష్యంగా మంచి ప్యానల్ గెలిపించండి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**

**బ్యాంక్ ప్రతిష్టను పెంచుతాం : చైర్మన్ అభ్యర్థి నందెపు శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పరిరక్షణ కొరకే నందెపు శ్రీనివాస్ నేతృత్వం లో వివిధ రంగాలలో పనిచేస్తున్న వ్యక్తులతో బ్యాంక్ ఎన్నికల్లో మంచి ప్యానల్‌ను ఏర్పాటుచేసి పోటీకి వెళుతున్నా మని ఎపిఐఐసి మాజీ ఛైర్మన్ శ్రిఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక సంహిత కళాశాలలోని సమావేశపు హాలులో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్యాంక్ పరిరక్షణ,అభివృద్ధి లక్ష్యంగా నగరంలోని ముఖ్య నాయకులంతా కలిసి నందెపు ప్యానల్‌ను బరిలో దించామని తెలిపారు. నందెపు శ్రీనివాస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌గానే కాకుండా, క్రెడ్కె, రోటరీ, ఎస్‌వి మార్కెట్, లయన్స్ వంటి వ్యాపార, సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన విశేష అనుభవం గల వ్యక్తి అన్నారు. రాజకీయ, స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా సమాజానికి సేవలు అందించారన్నారు. నందెపు శ్రీనివాస్‌తో పాటుగా ఆయన ప్యానల్‌లోని నందం కుమార్ రాజా, లంక సత్యనారాయణ, దూడల త్రినాద్, పెదిరెడ్ల శ్రీనివాస్, కస్సే రాజేష్, పెంకే సురేష్‌లు వివిధ రంగాల నుంచి రావడమే కాకుండా బ్యాంక్ డైరెక్టర్‌లుగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో కూండ్రపు రాంబాబును ప్యానల్‌లో పెట్టామన్నారు. డిసిసిచైర్మన్ ఆకుల వీర్రాజు తనయుడు, యువ వ్యాపారి, పారిశ్రామికవేత్త అయిన ఆకుల శ్రీనివాస్ ఈ ప్యానల్‌లో పోటీ చేస్తున్నారన్నారు. గతంలో డైరెక్టర్‌గా పనిచేసి బ్యాంక్ అభివృద్ధికి పాటుపడిన నందూరి రమణ(కేబుల్ రమణ) సోదరుడు నందెపు సుబ్బారావు, పెంకే సురేష్ డైరెక్టర్ గా పనిచేసిన అనుభవం అన్నది, బీసీ సమాజిక వర్గం నుంచి పోటీలో ఉన్నారు, ఈ ప్యానల్ నుండి పోటీ చేస్తున్నారని తెలియజేశారు. గత సాధారణ ఎన్నికల్లో తమ పార్టీ ఓటమి పాల్కైనప్పటికీ బ్యాంక్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బ్యాంక్‌ను అభివృద్ధి పథంలో నడపగలరన్న నమ్మకంతోనే నందెపు ప్యానల్‌ను పోటీలో పెట్టామన్నారు. నందెపు ప్యానల్‌ను గెలిపిస్తే బ్యాంక్‌ను అగ్రబాగాన నిలపగలరన్న నమ్మకం తమకు ఉందన్నారు. గత సాంప్రదాయాల దృష్ట్యా బ్యాంక్ ఎన్నికలు ఏకగ్రీవం కావాలని తాము ఆశించామని, అయితే గతంలో బ్యాంక్‌లో అవతవకలకు పాల్పడి 51ఎంక్వయిరీ ఎదుర్కొన్న వ్యక్తితోనే ప్యానల్ ఏర్పాటు చేయడంతో ఎన్నికలు అనివార్యం అయ్యాయన్నారు. మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ 51 ఎంక్వయిరీ తాను వేయించినట్లుగా ఆర్యాపురం బ్యాంక్ మాజీ ఛైర్మన్, ప్రస్తుత ఛైర్మన్ అభ్యర్థి చల్లా శంకరరావు ఆరోపించడం సరికాదన్నారు. ఆయన చేసిన ఆరోపణలు అన్నీ అసత్యాలేనన్నారు. కేవలం ఓటమి నైరాశ్యంతోనో తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. చల్లా శంకరరావు ఛైర్మన్‌గా ఉన్న కాలంలో సిఇవోగా పనిచేసిన సుబ్రహ్మణ్యంతో పడకపోవడంతో అసిస్టెంట్ సిఇవో సుధాకర్‌తోనూ, నాటి డైరెక్టర్ యెనుమల రంగబాబుతో ఫిర్యాదులు చేయించి 51 ఎంక్వయిరీ వేయించారన్నారు. 2009లో తనపై ఎమ్మెల్యేగా పిఆర్‌పి నుండి పోటీ చేసినప్పటికీ 2013లో చల్లా బ్యాంక్ ఛైర్మన్ కావడానికి సహకరించానని గుర్తు చేశారు. చల్లాపై 51 ఎంక్వయిరీ 2016%-%17లో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే జరిగిందని గుర్తుచేశారు. ఎంక్వయిరీ పూర్తి అయ్యి రూ.5కోట్ల 62 లక్షలు బ్యాంక్‌కు చెల్లించాలని బ్యాంక్ ఛైర్మన్, సిఇవో, డైరెక్టర్‌లకు పెనాల్టీ విధించారన్నారు. దీనిపై హైకోర్టు నుండి స్టేలు తెచ్చుకున్నారన్నారు. అప్పటి సిఇవో సుబ్రహ్మణ్యంను బ్యాంక్ నుండి బయటకు పంపించాలని వేయించిన 51 ఎంక్వయిరీ తిరిగి చల్లా మెడకే చుట్టుకుందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమన్న నైరాశ్యంతోనే తనపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. తనపై చేసిన ఆరోపణలపై చల్లా క్షమాపణలు కోరాలని లేని పక్షంలో ఆయనపై తాను పరువు నష్టం దావా వేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కేవలం బ్యాంక్ పరిరక్షణ, డిపాజిట్‌దారులు, సభ్యుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నందెపు నేతృత్వంలో ప్యానల్‌ను ముందుకు తీసుకువచ్చామన్నారు. శనివారం జరిగే ఎన్నికల్లో నందెపు ప్యానల్‌ను గెలిపించాలని కోరారు. వైసిపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మంచి వ్యక్తులతో నగరంలోని ముఖ్యులంతా కలిపి ఏర్పాటుచేసిన నందెపు ప్యానల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ చిరు వ్యాపారులు, పేద వర్గాలకు చేయూతను ఇచ్చే సహకార బ్యాంకింగ్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో నందెపు శ్రీనివాస్ ప్యానల్‌ను రంగంలో ఉంచామని, ఈ ప్యానల్‌ను గెలిపించడం ద్వారా ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్‌ను పరిరక్షించుకోవాలన్నారు. దేశంలోనే మంచి గుర్తింపు కలిగిన ఆర్యాపురం బ్యాంక్ ప్రతిష్టను మరింత పెంచే విధంగా పనిచేయగల సామర్థ్యం నందెపు శ్రీనివాస్ ప్యానల్‌కు ఉందన్నారు. బ్యాంక్ డిపాజిట్‌లు ప్రస్తుతం రూ.680 కోట్లు ఉన్నాయని వాటిని రెట్టింపు చేయడం, ఎన్‌పిఎను తగ్గించి సాప్ నుండి బ్యాంక్‌ను బయటకు తీసుకువచ్చి వాటా దారులకు 15శాతం డివిడెండ్‌లు అందించడంతో పాటు బ్యాంక్ సిబ్బందికి సరైన సదుపాయాలు,వేతనాలు కల్పించి వారి సంక్షేమానికి పాటు పడటం లక్ష్యంగా నందెపు ప్యానల్ పనిచేస్తుందన్నారు. ఆ విధంగా నందెపు నేతృత్వంలో ప్యానల్ పనిచేసే బాధ్యతను తామంతా తీసుకుంటామన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయా మని నిర్లప్తతో ఇంటివద్ద కూర్చోకుండా బ్యాంక్ పరిరక్షణ కొరకు పోరాడాలన్న లక్ష్యంతోనే ఎన్నికల బరిలో దిగామన్నారు.గతంలో పదవులో ఉన్న వారు నామినేషన్ పదవులు కట్టబెట్టడానికే పరిమితం ఆయ్యారని, బ్యాంక్ ఎన్నికల్లో పోరాడే విషయంలో చతికల పడ్డారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, అయితే ప్రజా స్వామ్య పరిరక్షణకు మనం చేయాల్సిన ప్రయత్నం మనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ అభ్యర్థి నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆర్యాపురం బ్యాంక్‌పై మచ్చపడిరదని, ఆ మచ్చను తొలగించి దేశంలోనే అగ్రగామి బ్యాంక్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తమ ప్యానల్ పనిచేస్తుందన్నారు. ఈనెల 20న జరిగే ఎన్నికల్లో తమ ప్యానల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చల్లా శంకరరావు హయాంలో జరిగిన అవకతవకలు కారణంగానే 51 ఎంక్వయిరీ చేసి రూ.5కోట్ల 62లక్షలు పెనాల్టీ వేశారని గుర్తు చేశారు. వారి హయంలోనే బ్యాంక్ సి గ్రేడ్‌లోకి పోయిందన్నారు. వారి పాలన తర్వాత అధికారులు కృషితో పాటు, తమ ప్రభుత్వంలో వేసిన కమిటీ వారి కృషితో ప్రస్తుతం బ్యాంక్ బి గ్రేడ్‌లోకి వచ్చిందన్నారు. బ్యాంక్‌పై పడ్డ మచ్చను తుడిచేసి, తిరిగి బ్యాంక్‌ను ఏ గ్రేడ్‌లోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. 51 ఎంక్వయిరీపై హైకోర్టు ఇచ్చిన స్టేను తొలగించి పెనాల్టీ దారుల నుండి బ్యాంక్‌కు పెనాల్టీ కట్టిస్తామన్నారు. డైరెక్టర్ అభ్యర్థి, మాజీ డైరెక్టర్ లంక సత్యనారాయణ మాట్లాడుతూ ఏయే అంశాలలో అవకతవకలు జరిగాయని గుర్తించి 51 ఎంక్వయిరీలో పెనాల్టీలు ఎవరికి ఎంత విధించారో వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో డైరెక్టర్ అభ్యర్థులతో పాటు పోలు విజయలక్ష్మి, సంకిస భవానీ ప్రియలు పాల్గొన్నారు.



## బడేటి జ్ఞాపకార్థం సుబ్రహ్మణ్యస్వామికి రూ. 20,118విరాళం

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణానికి స్వర్గీయ బడేటి సత్యనారాయణ (క్రాఫ్ట్ మాస్టర్) జ్ఞాపకార్థం 20,118 రూపాయలు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆలయకమిటీ సభ్యులకు బడేటి సత్యనారాయణ (క్రాఫ్ట్ మాస్టర్) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆయన జ్ఞాపకార్థం విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బడేటి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బడేటి సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలోని ఎస్సీ పేటలో వర్షానికి నీటితో నిండిపోయిన ఎంపీపీ స్కూల్




**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల చుట్టూ వర్షపు నీటితో నిండిపోయింది. ఆటస్థలమంతా వర్షం నీటితో నిండిపోయింది పిల్లలు ఆడుకోవడానికి అవకాశం లేని పరిస్థితి ఉంది .చిన్నపిల్లలు బాత్ రూమ్ కి వెళ్లాలన్న నీటిలో నుంచి నడుచుకు వెళ్లాలి. ఇలాంటి పరిస్థితుల్లో అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని స్కూలు చుట్టూ నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ఆధార్ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

### ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 23 నుండి 26 వరకు మండలంలో గల అన్ని ఉన్నత పాఠశాలలలో ఆధార్ నమోదు, బాల ఆధార్ నమోదు, ఇప్పటికే ఆధార్ ఉన్నప్పటికీ 10 సం.లు క్రితం పొందిన వారి బయోమెట్రిక్ డేటా అప్డేట్ చేయుటకు ఆధార్ క్యాంప్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదుపాయాన్ని అందరు వినియోగించు కోవాలని అల్లవరం ఎంపీడీఓ కృష్ణ మోహన్ తెలియచేసారు.

## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం నిషేధం



**అమలాపురం, విశ్వంవాయిస్:** బహిరంగ ప్రదేశాలలో ధూమ పానం చేయడం నిషేధించడం అయినదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి యం దుర్గారావు దొర సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. కమిషనర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల అనుసారంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో స్టేట్ లీగల్ కన్సల్టెంట్ , పోలీస్ శాఖ వారు, లేబర్ శాఖ వారు , మున్సిపల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జాన్ లేవి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో పొగాకు, టొబాకో సేవించడం నేరం, స్కూల్స్, కాలేజ్, ప్రభుత్వ ఆఫీసుల్లో చట్టప్రకారం 100 మీటర్ల దూరంలో షాపుల్లో ఎటువంటి పొగాకు ఉత్పత్తులు అమ్మరాదు. అలా అమ్మినట్లయితే చట్టపరంగా జరిమాణం, జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. రాష్ట్ర ఆరోగ్య శఖ హెల్ప్ లైన్ నెంబర్ 1800 425 2024 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయవచ్చునా అని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ లో స్టేట్ లీగల్ కన్సల్టెంట్ పి శివశంకర్, పోలీసు వారు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి స్వరూప్, సబ్ ఇన్స్పెక్టర్ చంటి , అకౌంటెంట్ ఆఫీసర్ జి వెంకట శ్రీను, సోషల్ వర్కర్ ప్రమీల, ఎన్సీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అరికట్టి పాలనను గాడిలో పెట్టాలి

**రాష్ట్రంలో హత్య రాజకీయాలు అరికట్టాలి... ప్రభుత్వ ఏర్పడిన 40 రోజుల్లో హత్యలు మానభంగాలు ఎక్కువయ్యాయి**

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న టిడిపి ప్రభుత్వం**

**కేంద్రాన్ని చంద్రబాబు ఎందుకు ప్రత్యేక హెూదా గురించి డిమాండ్ చేయలేకపోతున్నారు**

**రాష్ట్ర లో హత్యా రాజకీయాలపై గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్ళాం ఈ సంఘటనలపై ఆయన జోక్యం చేసుకోవాలి**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో హత్య రాజకీయాలు అరికట్టి శాంతిభద్రతలు నెలకొల్పాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. గురువారం రాజమండ్రి మార్గాన్ని ఎస్టేట్ లోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని, హత్య రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ను ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నించారు.ఒక ఎంపీ తన సొంత నియోజకవర్గంలో పర్యటించేందుకు వెళితే టీడీపీ మూకలు దాడులకు పాల్పడ్డారని అన్నారు. వినుకొండలో ఒక యువకుడ్ని హత్య చేసిన దుర్మార్గపు ప్రభుత్వమని అన్నారు. నడిరోడ్డుపై టిడిపి కార్యకర్తలు వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ యువకుడి పై దాడి చేసి చంపేశారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో జైలు కెళ్ళిన ప్రేమోన్మాది బయటికి వచ్చి బాధితురాలు తల్లిపై దాడి చేశాడని తెలిపారు. వైసిపి కార్యకర్తలు నాయకులు జరుగుతున్న సంఘటనలకు పోలీసులు కొమ్ముకాస్తున్నారా అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు ప్రశ్నించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ ను అమలు చేస్తామని ముఖ్యమంత్రి కుమారుడు, మంత్రి లోకేష్ నేరుగా చెబుతున్నాడని అన్నారు.గడిచిన 40 రోజుల్లో జరుగుతున్న దాడులపై చంద్రబాబు ఎందుకు శ్వేత పత్రం రిలీజ్ చేయటం లేదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో హత్య రాజకీయాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హత్యా రాజకీయాలను ప్రేరేపించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల పై గవర్నర్ బాధ్యత తీసుకోవాలి అన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ సమావేశాల ప్రారంభమైన దృష్ట్యా నితీష్ కుమార్ బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు ప్రత్యేక హెూదా గురించి ప్రకటన చేయలేకపోతున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కూడా చంద్రబాబు హెూం మంత్రి అమిత్ షా ను కలిశారని ప్రత్యేక హెూదా గురించి అడిగారా లేదా అని అన్నారు. కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు జరగాల్సిన న్యాయాన్ని ఎందుకు అడగలేకపోతున్నారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కావాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. తమ ప్రభుత్వంలో రాజమండ్రిలో చేసిన అభివృద్ధిని కాపాడాలని కోరారు.వీలైతే మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. కంబాలచెరువు పార్కు కు టికెట్ తీసేస్తామని గతంలో చెప్పారు ఎందుకు తీయడం లేదని అన్నారు.కాంట్రాక్టర్ పర్సంటేజ్ ఇస్తున్నాడా? ని టిడిపి నాయకులను ప్రశ్నించారు. హ్యాపీ స్ట్రీట్ ను కోటిలింగాల ఘాటుకు మార్చేసారని అక్కడ బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్, మినహా ఏమున్నాయి అని అన్నారు. తమ హయాంలో యోగా బొమ్మలు ఏర్పాటు చేస్తామని దానికి నల్ల రంగు వేసి విగ్రహాలను పాడు చేశారని అన్నారు.టిడిపి పాలన రాజమండ్రి కళావిహీనంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రీ ఇసుక పేరుతో టిడిపి నాయకులు అక్రమార్జనకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, వైసిపి నాయకులు ఎన్ వి శ్రీనివాస్, మజ్జి అప్పారావు,మార్తి లక్ష్మి, వాసంశెట్టి గంగాధర్, కడియాల శ్రీనివాస్, కడలి వెంకటేశ్వర రావు, కానుబోయిన సాగర్, బిల్డర్ చిన్న తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో మండపేట డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట ప్రాంతానికి పేరు తెచ్చేలా డిగ్రీ కళాశాల విద్యార్థులు కృషి చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట డిగ్రీ కళాశాలలో గురువారం స్మార్ట్ మెటీరియల్ పై ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పోస్టర్ ను ఆయన విడుదల చేశారు. ఆగష్టు నెలలో 22, 23 తేదీల్లో మండపేట డిగ్రీ కళాశాలలో రెండురోజులపాటు స్మార్ట్ మెటీరియల్ పై ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సైన్టిస్టులు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టడం మండపేట చరిత్రలోనే ప్రప్రథమం అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు కన్వీనర్ కె.శ్రీనివాసరావు, సెక్రటరీ కె.కిరణ్ కుమార్ ,డాక్టర్ నెహ్రూ నాయక్ గోపాలకృష్ణ, సుధారాణి ఇతర అద్యపకులు పాల్గొన్నారు.

# రాయల వారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఎమ్మెల్యే పంతం నానాజీ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ,కొండయ్య పాలెం శారదా దేవి గుడికి వెళ్లే నాలుగు రోడ్ల జంక్షన్ నందు దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహా రాజు శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేయాలని కోరుతూ కరపత్రాన్ని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి దాసు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ సానుకూలంగా స్పందిస్తూ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో కాకినాడ రంగా మిత్ర మండలి సభ్యులు మరియు జేఏసీ నాయకులు ఆంధ్ర కాపు సద్భావన సంఘ సభ్యులు, శ్రీకృష్ణదేవరాయల అభిమానులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేర్చిన వేగుళ్ళ

## కొరిమిల్లికి ఆరు ట్రాన్స్ఫార్మర్‌లు.. తీరిన విద్యుత్ సమస్య : గ్రామస్తులు హర్షం



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యే వేగుళ్ళ మాట ఇచ్చారంటే ఖచ్చితంగా నెరవేరుస్తారని ప్రజల నమ్మకం. ఇచ్చిన హామీ నెల రోజుల వ్యవధి లోనే నెరవేర్చి ప్రజల మన్ననలు పొందారు. వివరాల్లో వెళ్తే... కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి లో లో ఓల్టేజ్ సమస్య ఎదుర్కొంటున్నామని అక్కడి ప్రజలు ఎన్నికల్లో ఎమ్మెల్యే దృష్టి కి తెచ్చారు. తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామం కు ఆరు కొత్త ట్రాన్స్ఫార్మర్ లు మంజూరు చేయించారు. వాటిని యుద్ధప్రాతిపదికన అమర్చారు.వాటిని గురువారం ఆయన ప్రారంభించారు. విద్యుత్ లోఓల్టేజి ఉండటంతో చిన్నారులు వృద్ధులు తో సహా రాత్రులు నిద్రలేకుండా ఉన్నామని కోరుమిల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార సమయంలో మహిళలు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని వేగుళ్ళ హామీ ఇచ్చారు. కోరుమిల్లి గ్రామానికి 6 ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయించారు. గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుమిల్లి గ్రామంలో 6 ట్రాన్స్ ఫార్మర్లను వేగంగా ఏర్పాటు చేయడంలో కృషి చేసిన ఎలక్ట్రికల్ డి.ఇ వై.విజయ ఆనంద్ ఏ.డి.ఇ కె.మురళీ మోహన్ , ఏ.ఇ ఎన్.ఎస్.రాజు లకు అభినందనలు తెలిపారు. రాజకీయ జన్మ ఇచ్చిన గ్రామం కోరుమిల్లి అని అనేక పర్యాయలు చెప్పిన ఆ నాయకుడు మరి అంత అభిమానించే ఈ గ్రామంలో కరెంట్ లోఓల్టేజి సమస్యలు ఎందుకు పరిష్కరించలేకపోయారని ఎద్దేవా చేసారు. తాను మాటలు గారడితో మోసం చేసే నాయకున్ని కాదని పనులు చేసి చూపించే నాయకున్ని అని అన్నారు. ఆనాడు అధికారంలో ఉండి కోరుమిల్లి గ్రామ ప్రజలందరిపై ఎంత ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నో ప్రలోభాలు చూపించిన ఒక్క ఓటు కూటమికి మెజారిటీ వచ్చిన రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పినప్పటికీ ఆ నాయకున్ని ప్రక్కన పెట్టి తన పై పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పై అభిమానం ఉంచారని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కోరుమిల్లి గ్రామం తనకు 1440 ఓట్లు మెజార్టీ ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు. పెద్ద కోరుమిల్లి, చిన కోరుమిల్లి గ్రామల అభివృద్ధికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి గ్రామాభివృద్ధికి తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, డి.ఇ వై.విజయ ఆనంద్ ఏ.డి.ఇ కె.మురళీ మోహన్, ఏ.ఇ ఎన్.ఎస్.రాజు లను ప్రజలు సత్కరించారు. తమ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డి.ఇ వై.విజయ ఆనంద్, ఏ.డి.ఇ కె.మురళీ మోహన్, ఏ.ఇ ఎన్.ఎస్.రాజు, ఎంపీటీసీ సుంకర వెంకటేశ్వరావు, మండల జనసేన అధ్యక్షుడు తుట్టుపు నాగరాజు, సుంకర శ్రీనివాస్ రావు ,సుంకర బుజ్జి, కొండిసెట్టి నాగేశ్వర రావు, వార్డు సభ్యులు వెలుగు బంటి యేసు దాసు, మోటుపల్లి బాపిరాజు, వెలుగుబంటి వీర భద్రం, తదితర టిడిపి, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్‌కి భారతరత్న ఇవ్వాలి: వాసిరెడ్డి ఏసుదాసు

## ఆంధ్ర కాపు సద్భావన సంఘ ఆధ్వర్యంలో ఎస్వీఆర్ 50వ వర్ధంతి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** విశ్వ నట చక్రవర్తి వెండితెర వేలవేల్పు ఎస్వీ రంగారావు కి భారతరత్న ఇవ్వాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ,కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నాగమల్లి తోట ఎస్వీఆర్ జంక్షన్ వద్ద విశ్వ నట చక్రవర్తి నట సార్వభౌమ సామర్ల వెంకట రంగారావు 50వ వర్ధంతి సందర్భంగా ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు గౌరవ అధ్యక్షులు కాపు రత్న బసవ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఎస్వీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ ఎవరైనా బతికుంటే చనిపోతారని కానీ ఎస్.వి.ఆర్ చనిపోయి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా ఉండిపోయారని తెలుగు చలనచిత్ర పరిశ్రమంలో ఆయన చేసిన పాత్రలు లో కీచకుడు, దుర్యోధనుడు, భీముడు, ఘటోత్కచుడు, యముడు ,రావణుడు, అలాగే పాతాళ భైరవి లో నేపాలి మాంత్రికుడిగా, రైతు బిడ్డగా సాంఘిక, జానపద ,పౌరాణిక పాత్రలో ఆయన చేసిన నటన మరి ఏ ఒక్క నటులు చేయలేరని, సాక్షాత్తు ఆనాడు ఎన్టీఆర్, ఏఎన్ఆర్ నటులు ఎస్వీ రంగారావుని మించిన నటుడు లేరని పొగిడిన సందర్భాలను గుర్తు చేశారు. నేడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆయనకి సముచితమైన స్థానం ఇవ్వలేదని ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఉపాధ్యక్షులు వినాయక మాధవరావు, సలాది మూర్తి ,అడపా ప్రకాష్ నాయుడు ,మాధవరపు పట్టాభి రామయ్య కార్యవర్గ సభ్యులు, జీవితకాల సభ్యులు, కూరాకుల చినబాబు, వెంకటేష్ నాయుడు, గొల్లపల్లి లక్ష్మణరావు, దామిశెట్టి శ్రీనివాస్ తుమ్మలపల్లి వాసు, మీడియా ప్రతినిధి బిందాన సురేష్, కొప్పిశెట్టి శ్రీను, కర్ణాసుల సత్యనారాయణ, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, రంగా మిత్రమండలి సభ్యులు పార్థసారథి ఎస్వీఆర్ అభిమానులు తదితరులు ఉన్నారు.

### సబ్సిడీ పథకం ద్వారా యువత నమో డ్రోన్

# దీదీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి





**మమ్మిడివరం /అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో డిఆర్డిఏ జిల్లా ప్రధాన కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ ( ఎన్ ఎస్ టి ఐ ) ఆధ్వర్యంలో గురువారం నమో డ్రోన్ దీదీ పథకం బైర్రాజు ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు. ఉచిత శిక్షణ డ్రోన్ కొనుగోలుకు 80 శాతం సబ్సిడీతో గ్రూప్ లోన్ ఏర్పాటు చేయుటపై అవగాహన సదస్సు నిర్వహించారు. పరిసర గ్రామాల్లో ఒక్కొక్క గ్రూపుకి కనీసం ఇద్దరికీ మాత్రమే గెలుపు ఇవ్వడం జరిగింది. ఈ సదస్సులో వరి పంటలలో నడి పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయుటకు , చేపల చెరువులు , రొయ్యల చెరువులపై మందులు జల్లుటకు చేపలు రొయ్యల వ్యాధులను గుర్తించుటకు వరి పంట ఎదుగుదలకు ఇంకా అనేక ఇతర విషయములు తెలుసుకొను ఈ డ్రోన్లు ఉపయోగపడతాయని ఈ డ్రోన్ ని ఉపాధిగా చేపట్టి ఎస్ హెచ్ జి సభ్యులు ఆదాయాన్ని సంపాదించే అవకాశం కలుగుతుందని అన్నారు. డ్రోన్ ఖరీదు పదిలక్షలు , సబ్సిడీ ఎనిమిది లక్షలు , బ్యాంకు రెండు లక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు ఎన్ ఎస్ ఎస్బిఐ నుండి డ్రోన్ ఆపరేటర్స్ రాకేష్, సతీష్ ప్రత్యక్షముగా డ్రోన్ చూపించి ఎన్ఎస్డిసి విజయవాడ నుండి చంద్రమౌళి స్కీం యొక్క అర్హతలు రిజిస్ట్రేషన్ విధానం తెలిపారు. కార్యక్రమంలో శివశంకర ప్రసాద్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ ఎం ఎం జిలాని, ఏపీడి జి విజయకుమార్ , డిపిఎం స్కిల్ డెవలప్మెంట్ లోకమాన్య పాల్గొన్నారు.

### సీతానగరంలో జాతీయ కుష్టు వ్యాధినిర్మూలన

# అవగాహన సదస్సు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వ ర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. సీతానగరంలో వైద్య సిబ్బంది పర్యటించి వైద్యుల సమక్షంలో ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కలిగించారు. శరీరంపై చర్మం రంగు మారినా, రంగు మారిన చర్మంపై వెంట్రుకలు మరియు చెమటలు పట్టడం, శరీరంపై ఎక్కడైనా చర్మం మందంగా ఉండడం, నూనె రాచినట్లు నునుపుగా ఉండటం, చర్మంపై బుడిపెలు ఏర్పడడం, అరచేతులు పాదాలు స్పర్శ కోల్పోవడం మొదలకు లక్షణాలు ఉండినట్లయితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, ఎంఎల్ హెచ్ పి, పి హెచ్ ఎన్, హెచ్ వి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం ఫ్యామిలీ ఫిజిషన్ ప్రోగ్రాం ని డాక్టర్ ఎం రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వాతావరణ మార్పులను వలన వచ్చే వ్యాధులు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి అరుణ, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశాలు ఆశ, సీతమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

### ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను

# వినియోచుకోవాలి

## పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గారాణి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకొని శ్రద్ధగా చదువుకోవాలని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట పట్టణం శ్రీ జవహర్ లాల్ మున్సిపల్ హై స్కూల్ లో గురువారం జరిగిన స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. విద్యార్థులకు యూనిఫామ్,బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పా టును విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్,శెట్టి కళ్యాణి, గ్రంథి శ్రీనివాస్, కాళ్లకూరి స్వరాజ్య భవాని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### తప్పిన ముప్పు

# కరెంట్ తీగలపై చెట్టు కొమ్మలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ఏడో వార్డులో వర్షం ధాటికి చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లపై పడ్డాయి.దీంతో వైర్లు తెగి పడ్డాయి.ప్రమాదాన్ని గమనించిన టిడిపి నాయకులు చాపల వీరబాబు విద్యుత్ శాఖ కు సమాచారం ఇచ్చి విద్యుత్ నిలుపుదల చేయించారు. కొమ్మ లు తొలగించారు. దీంతో ముప్పు తప్పింది. వివరాలు ఇలా వు న్నాయి. మండపేట 7వ వార్డులో గాలి వానకు చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. సర్వీస్ వైర్లు పై పడి వైర్లు తెగి పడ్డాయి.అక్కడికి హుటాహుటిన స్థానిక టిడిపి నాయకులు చాపల వీరబాబు వెళ్లారు. కరెంటు సరఫరా నిలిపివేశారు. రోడ్డు మీద వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా విరిగి పడిన చెట్టు కొమ్మలను తీసేసారు. సంబంధిత లైన్మెన్ వచ్చి రోడ్డు మీద పడి ఉన్న సర్వీస్ వైర్లను సరిచేసి రోడ్డు మీద వెళ్లే వారికి ఆటంకం లేకుండా చేశారు. రోడ్డు మీద ఉన్న సర్వీస్ వైర్లను తొలగించారు. ఈ భారీ వర్షంలో స్పందించిన లైన్మేన్ గణేష్ సురేంద్ర ఎలక్ట్రికల్ బృందాన్ని, వీరబాబును స్థానికులు అభినందించారు.

### సబ్ డివిజన్ నిమిత్తం వచ్చిన భూములు

# ఆన్లైన్లో నమోదు చేయాలి

## జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ :** భూములు ఆన్ లైన్ లో నమోదు, సబ్ డివిజన్ నిమిత్తం ప్రజల నుంచి అందిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో అన్ని మండల సర్వేయర్‌లతో జేసీ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు నమోదు నిమిత్తం ఆన్ లైన్, వివిధ మండల డివిజన్ కార్యాలయంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రతి వారం తిరస్కరించబడిన కేసు లకు సంబంధించి కారణాలపై తగిన వివరాలు అందించాలని జేసీ తెలిపారు. సమావేశంలో జిల్లా సర్వే శాఖ ఏడీ బి.లక్ష్మినారాయణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కాకినాడ, పెద్దాపురం డివిజనల్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ఘాతానికి ఒకని మృతి



**ప్రత్తిపాడు, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని వైష్ణవ మాన్యం కాలనీలోని ఓ ఇంటి యజమాని గురువారం ప్రమాదవశాత్తూ విద్యుత్ ఘాతానికి గురై మరణించాడు. మేకల కాపరి కోన లోవ కుమార్ (35) ప్రతిరోజు తన దినచర్యలో భాగంగా మేకలకు మేత నిమిత్తం పచ్చిరొట్టను తెచ్చేందుకు పొలానికి వెళ్ళాడు. పామాయిల్ తోటలో పామాయిల్ మట్టపై పచ్చిరొట్టను కోస్తుండగా మట్ట తెగి పడి, కత్తి అదుపు తప్పి విద్యుత్ తీగలపై పడింది. ఫలితంగా లోవకుమార్ విద్యద్ఘాతానికి గురై అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఐదేళ్ళ కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ పరామర్శించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలను అందించి ఆదుకుంటామని బాధితులకు హామినిచ్చారు.

### టీడీపీ కార్యకర్తలపై నమోదైన

# తప్పుడు కేసులను ఎత్తివేయాలి

## హెూం మంత్రిని కోరిన "పిల్లి" దంపతులు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్‌సీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులను ఎత్తివేసే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని హెూం శాఖ మంత్రి అనితను కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు కోరారు. విజయవాడలోని హెూం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో అనిత తో పిల్లి దంపతులు సమావేశమైయ్యారు.కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో కేసులను ఎదుర్కొని ఎంతో మంది పార్టీ కోసం పోరాటం చేశారని పలు గ్రామాల్లో కొంత మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై స్థానిక వైసిపి నాయకులు ఉద్దేశ పూర్వకంగా పెట్టిన కేసులను వీలైనంత త్వరగా కేసులు ఎత్తివేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇందుకు సంబంధించి కార్యకర్తలపై నమోదైన కేసుల వివరాలను తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి ఇప్పటికే పంపించడం జరిగిందని పిల్లి దంపతులు తెలిపారు. దీనిపై హెూం మంత్రి అనిత సానుకూలంగా స్పందించి కార్యకర్తలపై నమోదైన కేసులను ఎత్తివేసేందుకు తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అనంతరం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి మహమ్మద్ ఫరుఖ్ ను పిల్లి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రులను కలిసిన వారిలో పెరికి సాధికార సమితి జిల్లా కన్వీనర్ కొమిరిశెట్టి నరసింగరావు, తెలుగుదేశం పార్టీ అరట్లకట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ (సత్తిబాబు) , రెడ్డి రూపేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అప్పా ఆవిర్భావ దినోత్సవం




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** అప్పా ఆవిర్భావ దినోత్సవం పిఠాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పి వెంకటాపురం గురుకుల పాఠశాలలలోఘనంగా జరిగింది. అప్పా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, చైర్మన్ డాక్టర్ పిల్లా చంద్రం, మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలల లో,గురుకుల పాఠశాలలలో ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో, సన్న బియ్యంతో భోజనం పెట్టాలని ,గురుకుల డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, కాస్మటిక్ సార్జీలు అమలు చేయాలని, రెగ్యులర్ టీచర్స్ ,రెగ్యులర్ ప్రిన్సిపాల్ ,రెగ్యులర్ డిస్టిక్ కోఆర్డినేటర్స్, ఏర్పాటు చేయాలని ,గ్యాస్ ప్రభుత్వమే డైరెక్టుగా పాఠశాలలకు,అందించాలని ,గ్యాస్ బకాయిలు, కూరగాయల బకాయిలు ,తక్షణమే అందించాలని, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ,పార్ట్ టైం, టీచర్లను మెరిట్ ద్వారా,రెగ్యులర్ చేయాలని ,పాఠశాలల లో పనిచేస్తున్న వర్కర్స్ ను ఆప్కోస్లో నమోదు చేయాలని ,వర్కర్స్ పాత బకాయిలు చెల్లించాలని ,వర్కర్స్ యొక్క జీతాలు వర్కర్స్ ఖాతాలోనే ప్రభుత్వం నేరుగా,జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. 2018లో పేద విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికై నిరంతరము కృషి చేస్తూ ఏపీ తెలంగాణలో ,ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు ,సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అభివృద్ధికై నిరంతరము రాజ్యాంగబద్ధంగా పోరాడుతూ రాష్ట్ర నలుమూలల పర్యటనలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై, ప్రభుత్వ అధికారులతో, ప్రజాప్రతినిధులతో ,అనేక సందర్భాలలో అనేక విషయాలను చర్చిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంది .అసోసియేషన్ ఏర్పడి ఏడో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, పేద విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ గుర్తించి ఈరోజు పిఠాపురం గురుకుల పాఠశాలలో చదువుకొనుచున్న ఏలేటి అనూష ఎంపీసీ, ఆ కుమార్తె అఖిల బైపిసి, నిండు సౌమ్య, పదో తరగతి, పెదపాటి దివ్యశ్రీ, పదవ తరగతి, కొమరపు రోజశ్రీ, తొమ్మిదవ. పి వెంకటాపురం గురుకుల పాఠశాల స్టూడెంట్స్ కే అనిత ఎంపీసీ, కే బాలసాయి అచ్యుత, బైపిసి సారోన్, ఎంపీసీ, కె సర్మిసా పదో తరగతి, జి ప్రవల్లిక పదో తరగతి,ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున 10,మందికి పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పూర్వపు గురుకుల పాఠశాల విద్యార్థి ప్రస్తుత, టీచర్ పిల్లా వెలుగు జ్యోతి. రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి విజయసాగర్, రేవు సురేష్ బాబు, సుధీర్, పశ్చిమల్ల శ్రీను, వాస సత్తిబాబు, మచ్చర్ల శ్రీనివాస్, తాటిపర్తి సత్యనారాయణ బొల్లం రాజు,ప్రిన్సిపాల్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు,

### ఆర్యాపురం బ్యాంకు ఎన్నికల్లో

# చల్లా శంకరరావు బెల్ట్‌ను గెలిపించండి

## 38,40 వార్డుల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రచారం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతిష్టాత్మక ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో చల్లా శంకరరావు ప్యానెల్ ను గెలిపించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విజ్ఞప్తి చేశారు.చల్లా బెల్టు విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక 38,40 డివిజన్లలో గురువారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రచారం నిర్వహించారు.చైర్మన్ అభ్యర్థి చల్లా శంకరరావు,38 వ వార్డు టీడీపీ ఇంచార్జి,ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ అభ్యర్థి బుడ్డిగ రవి కొండలరావుతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఆర్యాపురం బ్యాంకులో సభ్యత్వం ఉన్న వారి ఇళ్ళకు వెళ్ళిన ఎమ్మెల్యే వాసు ఆ బ్యాంకు అభివృద్ధి కోసం, ఖాతాదారుల శ్రేయస్సు కోసం చల్లా ప్యానెల్ లోని అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.గతంలో చైర్మన్ గా చేసిన తమ పెద్దనాన్న చల్లా శంకరరావు బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు.ఆయనపై ప్రత్యర్థి ప్యానెల్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మడం లేదని,చల్లా హయాంలో బ్యాంకు అన్నివిధాలా ముందంజ వేసిందని ఆదిరెడ్డి వాసు వివరించారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆదిరెడ్డి వాసును బుడ్డిగ రవి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సత్కరించి,వెండి కిరీటం,ఖడ్గం బహుకరించారు. ఈసందర్భంగా వార్డులోని ఏడుగురికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతులు మీదుగా రూ.5 వేల వంతున నగదు అందచేశారు.వారిలో ఆరోగ్యసమస్యతో బాధపడుతున్న కరిని సత్యనారాయణ, హార్ట్ పేషెంట్ సారివల్లి శిరి,విద్యార్థి సింహా లోకేష్,భర్త మరణించిన ఆర్పీ పూర్ణ,భర్తకు డయాలసిస్ చేయించడానికి సైతాన్ లక్ష్మికి, వృద్ధురాలైన దిరిశాల లక్ష్మి కంటి ఆపరేషన్ల కోసం, పేదరాలైన ఒంటరి మహిళ మానసదేవి ఉన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుడ్డిగ గోపాలకృష్ణ,అన్నే రంగనాయక ప్రభు,కాశి నవీన్,రవి యాదవ్,బుడ్డిగ రాధా,సింహా వెంకటేష్, నాని,సింహా నాగమణి,మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## కొమరగిరి హౌసింగ్ పట్టాదారులకు
# అవగాహన సదస్సు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్**
కాకినాడ 29వ డివిజన్లో కూటమి నాయకులు కార్యకర్తలు హౌసింగ్ కార్పొరేషన్ పీడీ , డీఈ ,ఏఈ ఆధ్వర్యంలో కొమ్మరిగిరి హౌసింగ్ పట్టాదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ గారు 2019 లో ఆవాస్ యోజన ఇల్లు పథకాలు వచ్చినవారు కోమ్మరిగిరి లో వచ్చిన పట్టాదారులు 2024 మార్చి నెలాఖరు లోపల అందరూ ఇల్లు కట్టుకొనవలెను. కేంద్ర ప్రభుత్వం రు 1,80,000 సాంక్షన్ అయిన వారందరూ కట్టవలెనని . లేనిచో అమౌంట్ తిరిగి వెళ్ళిపోతుంది . ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని అందరూ ఇల్లు పూర్తి చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కాకినాడ సౌత్ మండల అధ్యక్షులు, తెలుగుదేశం 29వ డివిజన్ ఇంచార్జ్ అమ్మల కంటి బలరాం, జనసేన 29వ డివిజన్ ఇంచార్జ్ రామారావు, మాజీ కార్పొరేటర్లు సిరియాల రాము సిరియాల లక్ష్మి, కొండబాబు తదితల్లి పాల్గొన్నారు.

## ఆర్యాపురం ఎన్నికల్లో బ్యాంక్ కూటమి చైర్మన్ అభ్యర్థి
# చల్లా శంకర్ రావు ప్యానెల్ గెలిపించండి

**జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ది ఆర్యాపురం బ్యాంక్ ఎన్నికల్లో జరుగుతున్న నేపథ్యంలో కూటమి ప్యానెల్ గెలిపించాలని తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్యాపురం బ్యాంక్ వందేళ్ళ చరిత్ర గల ప్రతిష్ట కలిగిన ఆర్యాపురం బ్యాంక్ ఎన్నికల్లో కూటమి నాయకులు బలపరిచిన చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా శంకర్ రావు ప్యానెల్ లో ఉన్న డైరెక్టర్ల ను గెలిపించుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందనీ అన్నారు. బ్యాంక్ ను అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలనీ ,డిపోజిట్లు సంఖ్యను కూడా అయన పాలక సమయంలో అంటే చల్లా శంకర్ రావు తోనే సాధ్యం అని అన్నారు. చల్లా హయమంలో బ్యాంక్ ఏ గ్రేడ్ లో ఉండేది అని,గత పాలకులు బ్యాంక్ సీ గ్రేడ్ కు తీసుకువచ్చి బ్యాంక్ ను భ్రష్టు పట్టించారని అన్నారు. బ్యాంక్ ఓటర్లు అందరూ కూటమి చైర్మన్ డైరెక్టర్ గుర్తులపై ఓటు వేసి అఖండ మెజారిటీ తో చల్లా ప్యానెల్ ను గెలిపించవలసిందిగా సురేష్ కుమార్ కోరారు.

## ఆర్యాపురం బ్యాంకు సంక్షేమం కోసం నందేపు
# శ్రీనివాస్ బెల్టును గెలిపించండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ది ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకమండలి చైర్మన్గా చల్లా శంకర్రావు ఉన్నప్పుడు అనేక అవకతవకులు జరిగాయని వాటిపై సిపిఐ నిరంతరం యుద్ధం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నగర సమితి సమావేశం కొండ్రపు రాంబాబు అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ ఈనెల 20న జరగనున్న ఆర్యపురం బ్యాంక్ పాలకమండలి ఎన్నికల్లో బ్యాంక్ సభ్యులు నందిపు శ్రీనివాస్ బెల్టు ను గెలిపించాలని ఆయన కోరారు. నందెపు బెల్ట్ లో అన్ని రంగాల ప్రముఖులు డైరెక్టర్లు గా ఉన్నారని ఆయన గుర్తు చేశారు సహకార వ్యవస్థ సజీవంగా బతకాలంటే కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు డైరెక్టర్గా ఉంటేనే బ్యాంకు పరిరక్షించబడుతుందని మధు తెలిపారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ కళాకారుడు జాంపేట బ్యాంక్ డైరెక్టర్ మహంతి లక్ష్మణరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వెన్నుదన్నుతోనే ఆర్యాపురం బ్యాంక్ నిలబడిందని లాభాల బాటలో పయనించిందని ఈ బ్యాంకును కాపాడుకోవాలంటే నందిపు శ్రీనివాస్ బెల్ట్ను గెలిపించుకోవాలన్నారు. సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు మాట్లాడుతూ నందెపు శ్రీనివాస్ బెల్టులో జట్ల సంఘం అధ్యక్షులు రాంబాబు పోటీ చేస్తున్నారని ఆయన కార్మిక నాయకుడని ఆయనను ఎన్నుకోవాలని అంతే కాకుండా నందెపు బెల్ట్ సభ్యులకు అఖండ మెజార్టీతో ప్రజలకు గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ,నల్ల రామారావు, నౌరుజి, భద్రరావు, సేపేని రమణమ్మ,ఎడ్ల లక్ష్మి ,కే శ్రీనివాస్, చింతలపూడి సునీల్, సత్యనారాయణ, టీ నాగేశ్వరరావు, జియో రామారావు, రామకృష్ణ ,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని
# ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పంతం నానాజీ ప్రారంభించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞ కార్యక్రమాన్ని క్రియా వలంటీర్లతో కలిసి గోదారిగుంటలోని కార్యాలయం నందు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ సారి కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలపాలని క్రియ వాలంటీర్లకు సూచించారు, సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు నియోజకవర్గంలోని ప్రతి జనసైనికుడు/వీర మహిళా సభ్యత్వ నమోదు చేసుకుని భీమా సదుపాయం పొందాలని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ లేదా కాకినాడ రూరల్ శాసన సభ్యుల కార్యాలయ సిబ్బందికి సంప్రదించాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని నియోజకవర్గ ప్రజలకు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు.

# గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై ఉక్కు పాదం మోపాలి

***దొంగతనాలను అరికట్టి..శాంతిభద్రతలను కాపాడాలి***

***తూర్పుగోదావరి జిల్లా నూతన ఎస్పీ డి నరసింహ కిషోర్ కు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతి***

***ఎస్పీ నరసింహ కిషోర్ నీ సత్కరించి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే బలరామకృష్ణ***



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా నూతన ఎస్పీ డి నరసింహ కిషోర్ (ఐపీఎస్) ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మర్యాద పూర్వ కంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ప్రశాంతతకు నిలయమైన తూర్పు గోదావరి జిల్లాకు ఎస్పీగా రావడం పై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాజానగరం నియో జకవర్గంలో బ్లేడ్ బ్యాచులు.. గంజాయి బ్యాచులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. బ్లేడ్ బ్యాచులు, గంజాయి బ్యాచ్‌లపై ఉక్కు పాదం మోపాలన్నారు. అలాగే తరచుగా తమ నియోజకవర్గంలో దొంగతనాలు జరుగుతున్నా యని తెలిపారు. దొంగతనాలు జరగకుండా చూడాలని.. ఆకతాయిల దుశ్చర్యలను అరికట్టి.. శాంతిభద్రతలను కాపాడి ప్రజలు ప్రశాంతంగా జీవించేలా సేవలను అందించాలని బలరా మకృష్ణ నూతన ఎస్పీ నరసింహ కిషోర్ ను కోరారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తో కొంతసేపు చర్చించిన ఎస్పీ నరసింహ కిషోర్ రాజానగరం నియోజకవర్గంలో ప్రజలంతా ప్రశాంతంగా జీవించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తమ పోలీసులు కూడా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించేలా చూస్తామన్నారు.

# డ్రైనేజీలు లేక అకాల వర్షాలతో అవస్థలు





**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** మండలంలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి కొరవడుతున్నాడానికి ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక రోడ్ల పైన నీరు నిలవడంతో పలు గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పలు కాలనీలో నీరు స్తంభించి, దోమలకు పందులకు ఆవాసాలుగా మారుతున్నాయి. అధికారులకు గ్రామాలపై ముందు చూపు లేకపోవడంతో సక్రమామైన డ్రైనేజీ వ్యవస్థ లేకున్నా కనీసం మురుగునీరు వర్షంనీరు పోయే మార్గాన్ని కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లకు నీరు పోయే వాటాన్ని చూపించ కుండా పనులు చేయడం, దీనికి తోడు డ్రైనేజీ వ్యవస్థ కూడా లేకపోవ డంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు తోడు మురికి నీరు చేరడంతో ఏ వ్యాధులు ప్రబలు తాయో అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం అధికారులు పారిశుద్ధ్యనికి, త్రాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్న సచివాలయాలలో నిధులు నిండుకోవడంతో సర్పంచులు, సెక్రటరీలు అటు అధికారులు ఇటు ప్రజలతో మానసికంగా నలిగిపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో పైసలు విదిలిస్తే కానీ పనులు కావడంలేకతో సెక్రటరీలు బహిరంగంగానే వాపోతున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ గ్రామాల్లో పారిశుద్ధ్యనికి, తాగునీటికి పెద్దపీట వేస్తున్న నిధుల కొరతతో గ్రామాల్లో రెండు పనులు తూతూ మంత్రంగానే సాగుతున్నాయటంలో సందేహం లేదు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో పాటు అధిక నిధులు వెచ్చించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించవలసిందిగా పలు గ్రామాలు ప్రజలు కోరుతున్నారు.

## కీటక జనతా నీటి ద్వారా ప్రభలే వ్యాధుల పట్ల
# ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**కాచి చల్లార్చిన నీటిని త్రాగండి : జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**





**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కీటక జనిత, నీటి ద్వారా ప్రబలే వ్యాధుల పట్ల ప్రస్తుత సీజన్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ అమరావతి నుండి నిర్వహించి త్రాగునీరు అందుబాటు, కీటక జనిత మరియు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, భారీ వర్షాలు ప్రకృతి విపత్తుల నిర్వహణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఆవాసంలో సమృద్ధిగా తలసరి రోజువారి 55 లీటర్లు సురక్షిత నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రస్తుత సీజన్లో గ్రామపంచా యతీ, మున్సిపల్ అధికారులు పారిశుధ్యం డ్రైనేజీల్లో పూడికతీత పనులు తరచుగా చేపడుతూ క్రిమి కీటకాల నివారణ కొరకు యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించాలని డ్రైనేజీల డీఫిల్టింగ్ పై ప్రత్యేక పోకస్ పెట్టాలని ఆదేశించారు. వైద్యాధి కారులు తమ తమ పరిధి లోని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న చోట ప్రబలడానికి గల కారణాలను అన్వేషించి, నివారణ చర్యలు చేపడుతూ వ్యాధి బారిన పడిన వారికి సత్వరమే చికిత్సలు అందించి నివారణ చర్యలు చేపడు తూ అందుకు అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపడుతూ ఎక్కడా దోమల వ్యాప్తికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టా లన్నారు. కీటకాలు నివారణకు వసతి గృహాల వద్ద దోమల నివారణ మందును పిచికారి చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులకు దోమ తెరలు అందించి వాటి వాడకంపై అవగాహన పెంపొందిం చి ఆరోగ్య భద్రతకు పాటుపడాలన్నారు డెంగ్యూ వ్యాధికి కారకమైన హాట్ స్పాట్లు ను గుర్తించి నివారణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. గోదావరి వరద ముంపు పొంచి ఉన్న లంక గ్రామాలలోని ప్రసవ తేదీ ప్రకారం ఆయా గర్భిణీలను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిం చాలని ఆదేశించారు. భారీ వర్షాలు గోదావరి వరదలు సంభవించే అవకాశం ఉన్నందున వరదలు ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆయన సూచిం చారు. విపత్తుల ఎదుర్కొనేందుకు అవసరమైన ఎన్ డి ఆర్ ఎఫ్ ,ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాల సహకారాన్ని అవసరమైన చోట్ల కోరాలని సూచిం చారు. వరదలు భారీ వర్షాల సమ యంలో కనీస కమ్యూనికేషన్ ప్లాన్ ఉండేలా ప్రణాళిక రచించాలన్నారు. సామాజిక రక్షిత మంచినీటి పథకాల వద్ద జనరేటర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వరద ప్రభా విత గ్రామాలలో నిత్యావసరాలు చౌక ధరల దుకాణాల లో సమృద్ధిగా నిల్వలు ఉంచడం జరిగిందన్నారు. తుఫాన్ షెల్టర్లు పునరావాస్ కేంద్రాలుగా నిర్వహించ డానికి సిద్ధపరచాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, డి సి హెచ్ ఎస్ కార్తీక్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, డిఆర్డిఎపిడివి శివ శంకర్ ప్రసాద్, డిపిఓ డి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసి బాబు, గోదావరి హెడ్ వర్క్స్ ఈ ఈ కే కాశీ విశ్వేశ్వర రావు, డ్రైనేజీ డీఈ ఎం వి వి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సెషన్స్ జడ్జ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన
# జిల్లా ఎస్పీ డి. నరసింహకిషోర్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
గురువారం ఉదయం స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణలో తూర్పుగోదావరి జిల్లా గౌరవ ప్రిన్సిపల్ మరియు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గంధం సునీత వారిని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మర్యాద పూర్వకంగా కలిశారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ గా డి. నరసింహ కిషోర్ జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గౌరవ ప్రిన్సిపల్ మరియు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గంధం సునీత వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాంతి భద్రతలు తదితర అంశాలపై సంభాషించడం జరిగింది.

## ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించండి మేము చెప్పిన
# వారికే ఇవ్వండి టీడీపీ నేతలు

**డ్వామా పీడీ అర్జున్ నాయక్‌కు టీడీపీ నేతలు హుకుం**

**ప్రకాశం, విశ్వంవాయిస్ న్యూస్ :** కురిచేడు మండలంలో మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామజిక తనిఖీ ప్రజావేదికలో మండల టీడీపీ నాయకులు చేరుకొని డ్వామా పీడీ అర్జున్ నాయక్ కు మేము పక్కా పొలిటికల్ ఇప్పుడు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లను తొలగించి మేము చెప్పిన వారిని నియమించాలని వారి ద్వారానే పనులు చేపించాలని డ్వామా పీడీ కి హుకుం జారీ చేసిన టీడీపీ నాయకులు.

## జిల్లా ఎస్పీని కలిసిన నగర
# ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీ డి.నరసింహ కిషోర్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసినారు. రాజమహేంద్రవరం సిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పరస్పరం సహకరించుకోవాలని సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన రూరల్
# ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :**
జనసేన పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పంతం నానాజీ ప్రారంభించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞ కార్యక్రమాన్ని క్రియా వలంటీర్లతో కలిసి గోదారిగుంటలోని కార్యాలయం నందు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ సారి కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలపాలని క్రియ వాలంటీర్లకు సూచించారు, సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు నియోజకవర్గంలోని ప్రతి జనసైనికుడు/వీర మహిళా సభ్యత్వ నమోదు చేసుకుని భీమా సదుపాయం పొందాలని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ లేదా కాకినాడ రూరల్ శాసన సభ్యుల కార్యాలయ సిబ్బందికి సంప్రదించాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని నియోజకవర్గ ప్రజలకు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు.

సినీ వాయిస్ CINEMA



# టిల్లు లుక్ మారింది..!

ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం అయినా కూడా ఆయనకు సక్సెస్ దక్కింది మాత్రం 'డీజే టిల్లు' తో అనే విషయం తెల్సిందే. డీజే టిల్లు సినిమా కి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమా కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. టిల్లు గెటప్ తోనే సిద్దు గత మూడు సంవత్సరాలుగా మీడియా కు కనిపిస్తున్నాడు. బయట ఏ కార్యక్రమం జరిగినా కూడా టిల్లు మూవీ లో ఎలా అయితే కనిపించాడో అలాగే కనిపిస్తున్నాడు. మాస్ లుక్ లో సిద్దు ను చూసి బోర్ కొడుతుంది అనుకున్న వారికి తన కొత్త లుక్ ను సిద్దు చూపించాడు. సిద్దు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన దర్శకత్వంలో తెలుసు కదా అనే సినిమాలో నటించబోతున్నాడు. ఇటీవలే సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రివీల్ చేయడం జరిగింది. స్టైలిష్ లుక్ లో చాలా హ్యాండ్సమ్ గా సిద్దు జొన్నలగడ్డ కనిపిస్తున్నాడు అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సిద్దు కు గుర్తింపు మరియు స్టార్ డమ్ తెచ్చి పెట్టిన టిల్లు లుక్ నుంచి బయటకు వచ్చాడు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాల తర్వాత సిద్దు చేస్తున్న సినిమా తెలుసు కదా సినిమా చేస్తున్న నేపథ్యంలో అందరి దృష్టి ఈ సినిమా పై ఉంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో రాబోతున్న 30వ సినిమా ఇదే కావడం విశేషం. ఈ సినిమాకు మ్యూజిక్ ని థమన్ అందించబోతున్నాడు. భారీ అంచనాల నడుమ రూపొందనున్న ఈ సినిమా లో సిద్దు లుక్ కి మంచి మార్కులు పడాయి.

# హీటెక్కించిన హాట్ బ్యూటీ!



అప్పటి నుంచి నెట్టింట త్రిప్తి ఎలాంటి ఫోటో అప్ లోడ్ చేసినా హాట్ టాపిక్ గానే మారుతోంది. త్రిప్తీ డిమ్రీ తర్వాత అన్నంత గా అమ్మడు ఫేమస్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఒకే ఒక్క హిట్...చిన్న రోల్ అయినా త్రిప్తిని తారా స్థాయికి తీసుకెళ్లింది యానిమల్. పాన్ ఇండియాలో అమ్మడి క్రేజ్ ఇప్పుడు మామూలుగా లేదు. ఒక్క హిట్ తో లైఫ్ టర్న్ అయిపోయింది. బాలీవుడ్ లో బిజీ నటీమణిగా మారిపోయింది. అప్పటి నుంచి నెట్టింట త్రిప్తి ఎలాంటి ఫోటో అప్ లోడ్ చేసినా హాట్ టాపిక్ గానే మారుతఞుంది. అమ్మడు మాములాగానే ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన బ్రాండ్ వేస్తుంది. అదే ఫాలోయింగ్ పీక్స్ లో ఉంటే ఇంకే రేంజ్ లో చెలరేగుతుందో చెప్పాల్సిన పనిలేదు. గత ఐదారు నెలలుగా త్రిప్తీ ఈ రకమైన యాంగిల్ లోనే నెట్టింట హాట్ టాపిక్ గా మారుతుంది. ఇన్ స్టా వేదికగా డిజైనర్ దుస్తుల్లో దూరిన ఫోటోల్ని వదులుతోంది. తనదైన మార్క్ ఎలివేషన్లతో ఆకట్టుకుంటోంది. తాజాగా అమ్మడు మరో స్టైలిస్ పిక్ తో వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా వైట్ కలర్ ఫ్రాక్ దుస్తుల్లో అమ్మడు ముస్తాబైన విధానానికి యువత ఫిదా అవుతుంది. నెక్ నుంచి హ్యాండ్స్ బాటమ్ ఒరకూ ఒకే డిజైన్ లో ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. డ్రెస్ మ్యాచింగ్ లో దుస్తుల్లో నూ తనదైన మార్క్ ఎలివేషన్ కి ఛాన్స్ ఇచ్చింది. అమ్మడి మ్యాకప్, హెయిర్ స్టైల్, ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది త్రిప్తీని మరింత అందంగా హైలైట్ చేసింది. ఇక త్రిప్తీ డిమ్రీ నటించిన బ్యాడ్ న్యూజ్ సినిమా రిలీజ్ కోసం ఎదురు చూస్తోంది. సినిమా ప్రమోషన్ లో చురుకుగా పాల్గొంటుంది. ఎక్కడికెళ్లినా త్రిప్తి అభిమానులు చూడటానికి గుమ్మి గూడుతున్నారు. అభిమా నుల ఆరాటం చూసి త్రిప్తి కూడా అంతే సంతోష పడుతోంది. ఏ నటికైనా కావాల్సింది ఈ రకమైన ఆదరణే కదా అంటూ సంతోషం వ్యక్తం చేసింది.

# ఖర్చు లేని ప్రమోషన్స్..!



డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ గా ఒకప్పుడు ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసే సినిమాలను అందించిన పూరీ జగన్నాథ్ ఈమధ్య తన స్థాయికి తగిన సినిమాలు ఇవ్వలేకపోతున్నాడు. పూరీ మార్క్ సినిమా వస్తే అది బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపిస్తుంది. తక్కువ రోజుల్లో ఎక్కువ ఇంపాక్ట్ కలిగించే సినిమాలు చేయడంలో పూరీ సిద్ధహస్తుడు. ఐతే ఎందుకో ఈమధ్య పూరీ తన రేంజ్ సినిమాలు చేయలేకపోతున్నాడు. టెంపర్, ఇస్మార్ట్ శంకర్ తో తిరిగి ఫాం లోకి వచ్చాడని అనుకోగా లైగర్ తో బాబోయ్ అనిపించేశాడు. ఇక ప్రస్తుతం డబుల్ ఇస్మార్ట్ తో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తున్నాడు. పూరీ డైరెక్షన్ లో రామ్ హీరోగా వస్తున్న డబుల్ ఇస్మార్ట్ సినిమా ఆగష్టు 15న రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ చేస్తూ నేషనల్ లెవెల్ లో హిట్ కొట్టాలని చూస్తున్నాడు పూరీ జగన్నాథ్. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి రీసెంట్ గా మార్ ముంతా చోడ్ చింతా సాంగ్ రిలీజైంది. మణిశర్మ మ్యూజిక్ అందించిన ఈ సినిమాలోని ఈ సాంగ్ మాస్ ఆడియన్స్ కు ఫీస్ట్ అందించింది. ఐతే ఈ సాంగ్ లోని ఒక డైలాగ్ బీఆర్ఎస్ నేతలకు ఆగ్రహాన్ని తెప్పించింది. సాంగ్ లో భాగంగా ఏం చేద్దాం అంటావ్ మరి అనే మాట వాడారు. ఇది బీఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావు తరచు అనే డైలాగ్. అయితే పాటలో ఆయన్ని ఉద్దేశించి కాకపోయినా మా మనోభావాలు దెబ్బతిన్నాయి అంటూ బీఆర్ఎస్ నేతలు ఈ సాంగ్ పై విమర్శలు చేస్తున్నారు. లేటెస్ట్ గా బీఆర్ఎస్ నేతలు సతీష్ కుమార్, రజితా రెడ్డి ఈ విషయంపై ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ లో డైరెక్టర్ పూరీ జగన్నాథ్ పై ఫిర్యాదు చేశారు. సాంగ్ లో డైలాగ్ తొలగించాలని వారు కోరారు. ఐతే ఫిర్యాదు తీసుకున్న పోలీసులు చిత్ర యూనిట్ నుంచి రెస్పాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఐతే ఈ ఇష్యూ వల్ల డబుల్ ఇస్మార్ట్ సినిమాకు విపరీతమైన ఫ్రీ ప్రమోషన్ జరుగుతుంది. పూరీ జగన్నాథ్ ఈ ఇష్యూపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

క్రీడా వాయిస్

# 167కోట్లు నష్టం: ఐసిసి

## టి20 ప్రపంచకప్ అమెరికాలో నిర్వహణ

### ప్రేక్షకులు లేక




దుబాయ్: అమెరికా-వెస్టిండీస్ వేదికలుగా జరిగిన టి20 ప్రపంచకప్ నిర్వహణతో అంత ర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) భారీగా నష్టపోయింది. భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌కు స్టేడియం ప్రేక్షకులతో పూర్తిస్థాయి లో నిండినా.. మిగిలిన మ్యాచ్‌లను చూసేందుకు ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో ఐసిసి ఏకంగా రూ.167కోట్లు నష్టపోయినట్లు గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. బేస్‌బాల్ అమితంగా ఇష్టపడే అమెరికన్లు క్రికెట్‌ను పెద్దగా ఆదరించకపోవడమే ఐసిసి నష్టాలకు కారణంగా తెలుస్తోంది. ఈ అంశంపై కొలంబో వేదికగా శుక్రవారం జరిగే వార్షిక సర్వసభ్య సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఈ అంశం తొమ్మిది పాయింట్ల ఎజెండాలో లేకపోయినప్పటికీ 'పోస్ట్ ఈవెంట్ రిపోర్ట్'గా టి20 ప్రపంచ కప్ నష్టంపై చర్చించనున్నారని కథనం. బిసిసిఐ సెక్రటరీ జై షాను ఐసిసి చైర్మన్‌గా ఎన్నికయ్యే అంశంపైనా చర్చ జరగనుంది.

# టి20 కెప్టెన్‌గా సూర్యకుమార్

## వన్డేల్లో కెఎల్ రాహుల్, శ్రేయస్‌కు చోటు

## శ్రీలంక పర్యటనకు జట్టును ప్రకటించిన బిసిసిఐ



ముంబయి: శ్రీలంక పర్యటనకు వెళ్లే జట్టును భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) గురువారం ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బిసిసిఐ సెలక్షన్ కమిటీ ప్రకటించిన టి20 జట్టుకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్, వన్డేలకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నారు. టి20 ఫార్మట్‌కు రోహిత్, కోహ్లి గుడ్‌బై చెప్పిన దృష్ట్యా వారి పేర్లను సెలెక్షన్ కమిటీ పరిశీలించలేదు. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రెండు ఫార్మాట్‌లకు ఎంపికయ్యాడు. అలాగే కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ తిరిగి వన్డేల్లో చోటు దక్కించుకోగా.. హార్దిక్ పాండ్యా టి20లకు ఎంపికై.. వన్డేలకు విశ్రాంతినిచ్చారు. ఇక రియాన్ పరాగ్‌కు తొలిసారి వన్డేల్లో చోటు దక్కగా.. ఢిల్లీ పేసర్ హర్షిత్ రాణా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. శ్రీలంక పర్యటన నుంచి టీమిండియాకు హెడ్‌కోచ్‌గా ఎంపికైన గౌతం గంభీర్ వ్యవహరించనున్నాడు. శ్రీలంక పర్యటనలో భాగంగా ఈనెల 27నుంచి భారత్ మూడు టి20లు, మరో మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది.

టి20 జట్టు: సూర్యకుమార్(కెప్టెన్), శుభ్‌మన్(వైస్ కెప్టెన్), జైస్వాల్, రింకు సింగ్, రియాన్ పరాగ్, పంత్, సంజు(వికెట్ కీపర్లు), హార్దిక్, దూబే, అక్షర్, సుందర్, బిష్ణోరు, అర్ష్‌దీప్, ఖలీల్ అహ్మద్, సిరాజ్.

వన్డే జట్టు: రోహిత్(కెప్టెన్, శుభ్‌మన్(వైస్ కెప్టెన్), కోహ్లి, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్(వికెట్ కీపర్లు, శ్రేయస్, దూబే, కుల్దీప్, సిరాజ్, సుందర్, అర్ష్‌దీప్, రియాన్ పరాగ్, అక్షర్, ఖలీల్ అహ్మద్, హర్షిత్ రాణా.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైంవాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్



# ధీనిధికి 14, రోహన్ బొప్పన్నకు 44

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ఈసారి అత్యధిక పతకాలు దక్కే ఛాన్స్ ఉంది. పతకాలకోసం అత్యుత్తమ క్రీడాకారులు పారిస్ ఒలింపిక్స్ బరిలో దిగుతున్నారు. ఈ క్రమంలో 2024 ఒలింపిక్స్‌లో భారత్‌నుంచి ప్రాతినిధ్యం వహించే అథ్లెట్లలో అతి పిన్న వయస్కుడిగా స్విమ్మర్ 14ఏళ్ల ధీనిధి నిలువగా.. అతిపెద్ద వయస్కుడిగా రోహన్ బొప్పన్న(టెన్నిస్) 44ఏళ్లు ఉన్నారు. వీరిద్దరి మధ్య 30ఏళ్ల వయసు అంతరం ఉంది. మహిళల 200మీ. ఫ్రిస్టైల్ విభాగంలో భారతజట్టులో ధీనిధి ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయనున్నారు. ఆమె 2023 స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో 2నిమిషాల 04.24సెకన్లలో గమ్యానికి చేరి జాతీయ రికార్డును బ్రేక్ చేసింది. అలాగే ఆర్చరీ మహిళల రికర్వు విభాగంలో భజన్ కౌర్ పారిస్ ఒలింపిక్స్‌కు తొలి బెర్త్‌ను దక్కించుకున్నారు. ఆ తర్వాత ఈషా సింగ్(19) షూటింగ్ విభాగంలో భారత్ తరపునుంచి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన మరో అతి పిన్న వయస్కురాలిగా నిలిచారు. ఈనెల 26నుంచి ఆగస్టు 11వరకు పారిస్ ఒలింపిక్స్ జరగనున్న సంగతి తెలిసిందే.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com